మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.mananationalistvoice.com    epaper.mananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 168 | 16 శనివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు




# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

- ఆ తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

## ఎన్నికలు కాగానే పెటరో ధరలు పెంచారు

### మోడీ వైఫల్యానికి ఇది నిదర్శనం

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శ



**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు.

- రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారింది
- జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి

అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టుకు శంకుస్థాపన

- దేశ అభివృద్ధిలో ఇక ఎపి కీలక భూమి అన్న చంద్రబాబు





02

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

## పెట్రో ధరల పెంపు అనివార్యం

### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు

### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొం టున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు.

## భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

- త్రాగు నీటి భద్రత పై ప్రత్యేక దృష్టి
- నీటి లభ్యత పెరగడంతో పాటు వినియోగం పెరుగుతుంది
- ఫ్లోరైడ్,నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రత్యేక దృష్టి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



02

## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

సిఎం రేవంత్‌కు అందించిన నోరి

ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సిఎం కితాబు



02

### రూ.650 కోట్ల పెట్టుబడితో

# భారీ ఫుడ్ ఇండస్ట్రీ

- జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్
- దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి

02

### గూడులేని ప్రతి పేద కుటుంబానికి

# సొంత ఇల్లు

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ
- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



02



## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

02

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

## వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

లీకేజీని అరికట్టేందుకు చర్యలు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



02

RNI : TGTEL/25/A4284

మొదటిపేజీ తరువాయి

# రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ

**సంగారెడ్డి,మే15 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44 ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీకి మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్‌కి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. తొగర్‌పల్లిలో ఇంత పెద్ద పరిశ్రమ రావడానికి నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష

**న్యూఢిల్లీ,మే15 నేషనలిస్ట్ వాయిస్**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం. ఇప్పటికే ఈ కేసును సీబీఐ విచారిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. వారు నష్టపోకూడదనే పరీక్ష రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నాం అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండేలా చూడటమే మా మొదటి లక్ష్యం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. ఏటా కోటి మందికి ఎన్టీఏ పరీక్షలు నిర్వహిస్తోంది. పేపర్ ఎలా లీక్ అయింది.. ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందన్న పూర్తి వివరాలు పూర్తి బహిర్గతమవుతాయి. ఈసారి ఎలాంటి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూసుకుంటాం. రీటెస్ట్ కోసం విద్యార్థులు నచ్చిన నగరాన్ని ఎంచుకోవడానికి వారం రోజులు గడువు ఇస్తున్నాం. జూన్ 14న అడ్మిట్ కార్డులు విడుదల చేస్తాం. నీట్ కోసం మళ్లీ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోన్న వార్తలు చూసి విద్యార్థులు ఆందోళన చెందొద్దని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

**న్యూఢిల్లీ,మే15 నేషనలిస్ట్ వాయిస్**

ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేడు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ . పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.

# దేశం గర్వించేలా పుట్టపర్తి అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

**పుట్టపర్తి,మే15 నేషనలిస్ట్ వాయిస్**

దేశం గర్వించే రక్షణ కేంద్రంగా పుట్టపర్తి తయారుకాబోతందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో 650 ఎకరాల్లో అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పుట్టపర్తి అనగానే సత్యసాయిబాబా గుర్తొస్తారు. తన బోధనలతో విశ్వశాంతికి కృషి చేశారు.రాయలసీమ ఒకప్పుడు డ్రాట్ జోన్ అని.. ఇప్పుడు గ్రోత్ జోన్‌గా మారిందన్నారు. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్ గుర్తొచ్చేదని.. ఇకపై జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ అని చెప్పుకుంటారని తెలిపారు. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 600 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్‌లో 1,500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తామన్నారు. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఏపీ నిలవనుందని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ భారతీయులకు గర్వకారణం. ఇప్పుడు అడ్వాన్స్డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రాజెక్టు రావడం ఎంతో కీలకమన్నారు. ఏఎంసీఏ ప్రాజెక్టు ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాత్ర పోషిస్తుందని చంద్రబాబు తెలిపారు. ఆధునిక స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. భారత రక్షణ శక్తిని ప్రపంచానికి చాటడంలో ఆపరేషన్ సిందూర్ ఓ ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని సీఎం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో వినియోగించిన డ్రోన్లు ఏపీలోనే తయారు చేసి పరీక్షించారని చెప్పారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడితో 7,500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఫైటర్ జెట్ ఇంటిగ్రేషన్‌తో పాటు పైలట్ టెస్టింగ్ కేంద్రంగా పుట్టపర్తి అభివృద్ధి చెందుతుందన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగలిగామని.. జెట్ స్పీడ్‌తో అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ఈ కీలక ప్రాజెక్టుతో మరిన్ని డిఫెన్స్ ప్రాజెక్టులు రాబోతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ ఫోర్జ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌తో కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీలకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేసి ఉత్పత్తి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శ్రీహరికోట అంతరిక్ష శక్తి, నాగాయలంక క్షిపణి శక్తి, పుట్టపర్తి రక్షణ శక్తి, విశాఖ నౌకాదళ శక్తిగా ఏపీ దేశానికి అండగా నిలుస్తుందని సీఎం అన్నారు. కడప స్టీల్ ప్లాంట్ పనులను జూన్‌లో ప్రారంభిస్తామని ప్రకటించారు. 2028 నాటికి కడప స్టీల్‌ఎ÷-లాంట్‌ను పూర్తిచేస్తామన్నారు. నాడు ఎన్టీఆర్, నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమకు నీరిచ్చేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ద్వారా భారతదేశంలోనే ఆధునిక డ్రోన్ ఎకో సిస్టమ్‌కు శ్రీకారం చుట్టాం. రూ.686 కోట్లతో 8 సంస్థలు ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఒకప్పుడు రాయలసీమ అంటే రతనాల సీమ. ఒకానోక దశలో అనంతపురం ఎడారిగా మారిపోయింది. రాయలసీమ రూపు రేఖలు పూర్తిగా మార్చిన ఘనత ఎన్టీఆర్‌ది. సీమకు నీళ్లు తీసుకురావాలి, ప్రజల జీవితాలను మార్చాలని ఎన్టీఆర్ సంకల్పించారు. ఆయన శ్రీకారం చుట్టిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. సమర్థ నీటి నిర్వహణతో సీమకు జలహారతి ఇచ్చాం. కేంద్రం సహకారంతో రాయలసీమ రూపు రేఖలు మారబోతున్నాయి. రాయలసీమను మళ్లీ రతనాలసీమ చేసే బాధ్యతను ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. కడప స్టీల్‌ప్లాంట్ పనులు జూన్‌లో ప్రారంభించి 2028 నాటికి నిర్మాణం పూర్తి చేసి రాయలసీమకు కానుకగా ఇస్తాం. దేశానికి ఏపీ రక్షణకవచంగా నిలబడుతోంది. ఒకప్పుడు గోల్డ్ అంటే కేజీఎఫ్.. ఇప్పుడు జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్. ఈ ఏడాది జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌లో 600 కిలోలు, వచ్చే ఏడాది 1500 కిలోల బంగారం ఉత్పత్తి చేస్తాం. బంగారం ఉత్పత్తికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ మారబోతోందని సీఎం అన్నారు.

# గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు.

# భూగర్భజలాల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు

**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

భూగర్భ జలాల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి భద్రత కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి సమస్యాత్మక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు.శుక్రవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ ,డిప్యూటి డైరెక్టర్ పి.జ్యోతికుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో భూగర్భ జలాల సంరక్షణ అన్నది అత్యంత ప్రాధాన్యతంశమని ఈ విషయంలో రైతులకు ప్రత్యేక అవగాహన కలిగించెందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అదే సమయంలో నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడడంతో పాటు వృధా గా పోయే నీటిని నియత్రించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణా రాష్ట్రంలో భూగర్భ జలాల లభ్యత పెరుగుతున్నప్పటికీ అదే స్థాయిలో నీటి వినియోగం పెరుగుతున్నందున నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. 2024 తో పోల్చిచూసినపుడు 2025 లో జలాల వినియోగం 45.93 శాతం నుండి 46.86 శాతానికి పెరిగిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.భూగర్భ జలాల సంరక్షణ అనేది ఒక ఉద్యమంలా ప్రజల్లోకి టిదుకెళ్లాలని నీటి సంరక్షణలో ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన అధికారులకు వివరించారు. అధికంగా భూగర్భ జలాల వినియోగం అవుతున్న ప్రాంతాలలో భవిష్యత్ అవసరాల దృష్ట్యా నియంత్రణ మీద దృష్టి సారించేయాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టుకునెందుకు గాను ఇంకుడుగుంటల నిర్మాణాన్ని ఇబ్బడిముబ్బడిగా ప్రోత్సాహించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల పరిమాణాలని నిరంతరం గుర్తించేందుకు వీలుగా 1,771 ఫిజోమిటర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.పైగా భూగర్భ జలాల నియంత్రణతో గ్రౌండ్ వాటర్ డిపా÷-టం÷-మెంట్ కు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమలు, మైనింగ్ యూనిట్లు,అపార్టుమెంట్లు,ప్యాక్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లకు భూగర్భ జలాల వినియోగానికి అనుమతులు ఇవ్వడం ద్వారా వినియోగ చార్జీల రూపంలో 25.80 కోట్లు గడించినట్లు ఆయన తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

**హైదరాబాద్,మే15 నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యూమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ

**న్యూఢిల్లీ,మే15 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్-ఫ్రం-హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ,మే15 నేషనలిస్ట్ వాయిస్**

ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది.

# ఎమ్మెల్యే ముకుందరెడ్డికి ఘన నివాళి కునారంలో 83వ జయంతి వేడుకలు



**పెద్దపల్లి జిల్లా: మే 15 నేషనలిస్ట్ వాయిస్**

ప్రతినిధి: కునారం ముద్దుబిడ్డ, ప్రజా నాయకుడు, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి 83వ జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గీసా రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమురన్న, డైరెక్టర్ దొమ్మటి రాజన్న, ఈడా లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా నాయకులు మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుందరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన 83వ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కార్యకర్తలు, గ్రామ ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా గీసా రాజు మాట్లాడుతూ ముకుందరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీటి సౌకర్యాల కల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన నాయకుడిగా ప్రజల హృదయాల్లో



నిలిచిపోయారని తెలిపారు. కునారం ప్రాంతానికి సాగునీటి సౌకర్యం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రైతులు, పేదల సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన చూపిన సేవా మార్గంలో నడిచి ప్రజలకు సేవ చేయడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ కొమురన్న మాట్లాడుతూ ముకుందరెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ ఆదరించేవారని, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన నాయకుడిగా ఆయనను ఎన్నటికీ మరవలేమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన విభాగం సభ్యులు, మహిళా కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిన మోదీ - (బీ జె పి) ప్రభుత్వం

### - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**



శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీసెల్,, పెట్రోల్ ధరలు పెంచి మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని,ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారిన డీసెల్, పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ నూతి. అదే విధంగా నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీ మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు.ప్రశ్నా పత్రాల లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో యువత భవితవ్యం పై ప్రభావం పడుతున్నదని,26 లక్షల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాల కోర్చి పిల్లలను చదివించారని, వారి ఆశలు నిరాశల చేసి దేశ విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మార్చారని భవిష్యత్ లో తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనుల బంద్‌కు కార్మికుల నిరసన

### - పాత విధానంలోనే ఉపాధి హామీ చట్టం కొనసాగించాలని డిమాండ్

**జనగామ జిల్లా, మే 15 (నేషనలిస్ట్ వాయిస్):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కార్మికులు శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ప్రథమ చికిత్స సౌకర్యం, తాగునీటి సరఫరా, పని ప్రదేశంలో నీడ వసతి వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త పిలుపు మేరకు జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బొమ్మెర, పాలకుర్తి, మంచుప్పుల తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పనులను కార్మికులు బంద్ చేశారు. కొత్త విధానంలోని లోపాలను కార్మికులకు వివరిస్తూ, భవిష్యత్తులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేసే ప్రమాదం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమసత్యం, మండల అధ్యక్షుడు కాకర్ల బాబు తదితరులు పాల్గొని కార్మికులకు అవగాహన కల్పించారు.



# మక్కజొన్న కొనుగోలులో ఆలస్యంపై రైతుల ఆగ్రహం

### - కొనుగోలు కేంద్రం ఎదుట నిరసన జాఫర్‌గఢ్

### వర్ధన్నపేట రహదారిపై ఆందోళన

**జనగామ జిల్లా,మే 15 (నేషనలిస్ట్ వాయిస్):**

జనగామ జిల్లా జాఫర్ ఘడ్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద శుక్రవారం రైతులు భారీ నిరసన చేపట్టారు. నెల రోజులుగా మక్కజొన్న పంటను కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం వద్ద నిల్వ ఉంచిన ధాన్యాన్ని రహదారిపై పోసి నిరసన తెలిపారు. కొంత ధాన్యాన్ని తగులబెట్టి తమ బాధను వెలిబుచ్చారు.తరువాత రైతులు రహదారిపై కూర్చొని చెట్ల కొమ్మలను అడ్డంగా వేసి వర్ధన్నపేటజాఫర్‌గఢ్ ప్రధాన మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. దీంతో సుమారు గంటపాటు వాహనాల సంచారం పూర్తిగా స్తంభించింది. వర్షాలు పడితే ధాన్యం పూర్తిగా పాడైపోయే పరిస్థితి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




# మంత్రి తుమ్మల ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు కార్యకర్తలు ఉద్యోగులు

### మంత్రిగా తుమ్మల నలబై ఏళ్ల ప్రస్థానం సందర్భంగా తుమ్మల నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**


శ్రీ రామచంద్రుడు ఆశీర్వాదంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కింది ..ఖమ్మం ప్రజలు ఇచ్చిన గౌరవం ప్రతిష్ట కీర్తి నిలబడేలా నా రాజకీయం తప్ప తల దించే పని చేయను..కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేదలు బడుగు వర్గాల వారికి మా కార్యాలయం ఎదురు చూస్తుంది..నా కోసం నా కుటుంబం కోసం పని చేయను ..నన్ను అక్కున చేర్చుకున్న ప్రజల కోసం చివరి శ్వాస వరకు.పనిచేస్తా.శాలువాలతో బోకేలతో నాకు సంతృప్తి ఉండదు నా మనుషులు శభాష్ అనేలా పేరు తెచ్చుకుంటే నాకు సంతృప్తి.మీరు రూమర్స్ నమ్మొద్దు నేను మొహం మీద అనే అలవాటు ఎందుకంటే నా మనుషులు ఇంకా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నా తపన.. నిజాయితీ నిబద్ధత గల నాయకులకు ప్రజల ఆదరణ ఉంటుంది నిజాయితీగా తుమ్మల మనుషులుగా మంచి పేరు తెచ్చుకోవాలి



# ప్రగతి విద్యా నిలయం విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

**జనగామ జిల్లా, మే 15 (నేషనలిస్ట్ వాయిస్):**

పదవ తరగతి ఫలితాల్లో పాలకుర్తి మండల స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించిన ప్రగతి విద్యా నిలయం విద్యార్థులు పుట్ట జదేశ్, బానోతు లాలు లకు తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను విద్యార్థులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వర్ రావు, కరస్పాండెంట్ వీరమనేని మంజుల, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని వారు పేర్కొన్నారు.





# ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై కీలక చర్చ

### బక్కని నరసింహులతో వనమా వాసు భేటీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**



తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ బాధ్యుడు, పార్టీ రాజకీయ వ్యవహారాల మండలి సభ్యుడు బక్కని నరసింహులను వనమా వాసు మర్యాదపూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చిం చారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో తెలుగు దేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యా చరణపై సమగ్రంగా చర్చించినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్స హించడం, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంపొం దించడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు.ప్రజలు ఎదుర్కొం టున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని కూడా చర్చిం చారు. రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల తరఫున పోరాటం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్య మరింత చురుకుగా ఉండాలని ఈ భేటీలో సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశం ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలకు కొత్త దిశను చూపుతుందని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఇది కీలక మలుపు కానుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అఖిల భారత పోలీస్ క్రీడా పోటీలలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి అద్భుత ప్రతిభ

### టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో పతకాల పంట

### జాతీయ స్థాయిలో కరీంనగర్ పోలీస్ కీర్తిని చాటిన హుజురాబాద్ ఏసీపీ మాధవి.

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మే 15,**



ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ (09.05.2026 నుండి 13.05.2026) వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల" (All India Police Games) లో కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ ఏసీపీ (టూజ్రా) వి. మాధవి గారు అద్భుత ప్రదర్శనతో రాణించి ఘన విజయం సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన గట్టి పోటీని తట్టుకొని, టేబుల్ టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ విభాగాల్లో ఆమె ఏకంగా నాలుగు పతకాలను కైవసం చేసుకుని రాష్ట్ర పోలీస్ శాఖకు, కరీంనగర్ కమిషనరేట్‌కు తీరని కీర్తిని తెచ్చిపెట్టారు.
హుజూరాబాద్ ఏసీపీ మాధవి సాధించిన

**పతకాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:**

**టేబుల్ టెన్నిస్ (Table Tennis) విభాగం:**

జి.ఓ. 50+ (+.ా. 50+) విభాగం: మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి రజత పతకం (Silver Medal) సాధించారు. జి.ఓ. 40+ (+.ా. 40+) విభాగం: మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో గట్టి పోటీనిచ్చి కాంస్య పతకం (Bronze Medal) కైవసం చేసుకున్నారు.ఎన్.జి.ఓ. (చీ.+.ా.) విభాగం: మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో రాణించి కాంస్య పతకం (Bronze Medal) సొంతం చేసుకున్నారు.

**బ్యాడ్మింటన్ (ఔుఎఅఔశీఅ) విభాగం:**

జి.ఓ. 50+ (+.ా. 50+) విభాగం: మిక్స్‌డ్ డబుల్స్ పోటీలలో అద్భుత ఆటతీరుతో కాంస్య పతకం (Bronze Medal) సాధించారు.

**పోలీస్ ఉన్నతాధికారుల ఘన అభినందనలు:**

జాతీయ స్థాయిలో ఒకే క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి భిన్నమైన విభాగాల్లో నాలుగు పతకాలు సాధించి, సరికొత్త రికార్డు సృష్టించిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మరియు సహచర అధికారులు ఘనంగా అభినందించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటూనే, క్రీడల పట్ల మక్కువతో కఠోర శ్రమకోర్చి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం అందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

# పెనుగొలను ,మేడూరు గ్రామాలలో రీ సర్వే గ్రామసభ,ర్యాలీ

**గంపలగూడెం. నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిసర్వే ప్రాజెక్ట్ లో భాగంగా గంపలగూడెం మండలము లో పెనుగోలను మరియు మేడూరు గ్రామాల నందు శుక్రవారం నుండి అత్యాధునిక పరికరములతో రిసర్వే పనులు ప్రారంభం అగును అని తెలుపుచూ రెండు గ్రామాల నందు తహసీల్దార్ గంపలగూడెం వారి ఆధ్వర్యంలో గ్రామ సభలు మరియు ర్యాలీ లు నిర్వహించడమైనది. సదరు గ్రామ సభలో తహసీల్దార్ వి. రాజ కుమారి గ్రామములో జరుగు రిసర్వే కు రైతులు అందరూ సహకరించాలని, రిసర్వే ను సద్వినియోగం చేసుకుని వారికున్న భూసమస్యలు పరిష్కరించుటకు సహకరించాలని, రిసర్వే లో రైతులు అధికారులు కోరిన విధముగా గ్రౌండ్ ట్రూటింగ్ సమయములో భూ హద్దులు చూపుటకు మరియు గ్రౌండ్ వాలిడేషన్ సమయములో వారీ వద్ద గల భూ హక్కు పత్రములు సకాలములో సమర్పించి నిర్ణీత వ్యవధిలో కచ్చితమైన వివరములతో రిసర్వే జరుగుటకు సహకరించాలని రైతులను కోరడమైనది. అనంతరం గ్రామములో రిసర్వే ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. సదరు కార్యక్రమమునకు గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొనున్నారు.




# ఏఎంసి నీ తనిఖీ చేసిన శాసనసభ్యులు గంగుల కమలాకర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేడు సందర్శించారు. మొక్కజొన్న కొనుగోళ్ల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజులుగా తాము మార్కెట్ కు తీసుకొచ్చిన ధాన్యాన్ని మార్క్ ఫేడ్ కొనుగోలు చేయడం లేదని ఈ సందర్భంగా రైతులు గంగుల కమలాకర్ కు మొర పెట్టుకున్నారు. మార్కెట్ లో అసౌకర్యాలతో పాటు దొంగల బెడద ఉందని, తాగేందుకు తాగు నీరు, ఎండ నుంచి రక్షణకు నీడ కూడా లేదని వాపోయారు. దీంతో గంగుల కమలాకర్ మార్కెట్ అధికారులతో ఫోన్ లో సంప్రదించి గత 15 రోజులుగా మక్కలను కొనుగోలు చేయక పోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు పడే ప్రమాదం ఉందని కావున యుద్ధప్రాతిపదికన మక్కలను వెంటనే కాంటా పెట్టి, సరిపడా లారీలు పెట్టి గోదాంలకు తరలించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఫాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాం సుంధర్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ లు పొన్నం అనిల్, ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్, సుంకి శాల సంపత్ రావు, గోనె నర్సయ్య, మంద రాజమల్లు, అరే శ్రీకాంత్, పబ్బతి రంగారెడ్డి, జువ్వాడి రాజేశ్వర్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులకు నిర్మాణాత్మకమైన, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయ, అధ్యాపకులు అంటున్నారు. శుక్రవారం నాడు కొనిజర్ల గ్రామంలో మోడ్రన్ ప్రైమరీ స్కూల్( హెచ్ డబ్ల్యు) ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, సి ఆర్ పి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారం ప్రచారం చేస్తూ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను వివరిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



# ఎంపీ వద్దిరాజు ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని,అన్ని వర్గాల ప్రజలు అసహనంతో ఉన్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం చేతకావడం లేదని,ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయట్లేదన్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోవడంతో, సంక్షేమ ఫలాలు అందకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.రైతుభరోసా అందక, రుణమాఫీ కాక, ధాన్యం కొనుగోళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.అదేవిధంగా విద్యార్థులు, యువత,మహిళలు,కార్మికులతో అన్ని వర్గాల ప్రజలు పదేళ్ల కేసీఆర్ సుపరిపాలనను గుర్తు చేసుకుంటూ చేసిన తప్పుకు బాధపడుతున్నారని వివరించారు.అసెంబ్లీ ఎన్నికలు 2028లో లేదా 2029లో, ఎప్పుడొచ్చినా కూడా గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలోని ముగ్గురు మంత్రుల దిమ్మెతిరిగేలా 10 సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఇందుకుగాను మనమందరం కూడా మరింత సంఘటితంగా ముందుకు సాగుదామన్నారు. ఇప్పుడు అంతటా కూడా డిజిటల్ యుగం నడుస్తున్నదని,ఆ బాటలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతూ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ఆన్ లైన్ ద్వారా మొదలుపెట్టాలని నిర్ణయించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.పార్టీ అధినేత నిర్ణయాన్ని,ఆదేశాన్ని స్వాగతిస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేస్తూ బీఆర్ఎస్ ను మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు, కమిటీల నిర్మాణానికి సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి గా నియమితులైన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లిని ఎంపీ వద్దిరాజు శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు లింగాల కమల్ రాజ్,కూరాకుల నాగభూషణం,ఆర్జేసీ, పగడాల నాగరాజు,శీలంశెట్టి వీరభద్రం,బచ్చు విజయ్ కుమార్, బెల్లం వేణు,మంజుల, కృష్ణ, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.








# మక్కల కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- రైతులకు ఇబ్బందులు కలుగొద్దు.. - కొనుగోలు చేసిన మక్కలను
- గోదాంకు వెంట వెంటనే తరలించాలి.. - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

జమ్మికుంట మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

మక్కల కొనుగోళ్లను వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన మక్కల బస్తాలను వెంటవెంటనే గోదాంలకు తరలించి భద్రపరచాలని సూచించారు. శుక్రవారం జమ్మికుంట మార్కెట్ యార్డులోని మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. అనంతరం రోజుకు ఎన్ని క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేస్తున్నారు. గన్ని బ్యాగుల కొరత ఉందా, రవాణా ప్రక్రియ ఎలా జరుగుతోందనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల కష్టం పంట రూపంలో వస్తుందని, అందువల్ల కొనుగోళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. లోడ్ చేసిన బస్తాలను వెంటనే గోదాంలకు తరలించాలని, గోదాంలో నిల్వ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.మార్కెట్ యార్డు పక్కన ఉన్న గోదాంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో స్టోర్ చేస్తున్న మక్కల బస్తాల నిర్వహణను పర్యవేక్షించి అధికారులకు తగిన సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియను సమన్వయం తో నిర్వహించాలని తెలిపారు.కొనుగోలు చేసిన ప్రతి బస్తాను సురక్షితంగా గోదాంలో భద్రపరచాలని, ఎప్పటికప్పుడు లిఫ్టింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న, హుజురాబాద్ ఆర్టీవో కే రమేష్ బాబు, జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ మహమ్మద్ షహబుద్దీన్ తహసిల్దార్ వెంకటరెడ్డి తో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చేయూత పెన్షన్లలో పారదర్శకతకు జీవన నిర్ధారణ

మే 15 నుంచి జూన్ 15 వరకు ప్రత్యేక ధృవీకరణ ప్రక్రియ

**మేడ్చల్ జిల్లా, మే 15 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి ):**



చేయూత పెన్షన్ లబ్ధిదారుల జీవన నిర్ధారణ మరియు వెరిఫికేషన్ ప్రక్రియపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం గురువారం ఐడాక్ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బందికి ప్రత్యేక మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు.ప్రభుత్వ పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకే చేరేలా చేయడం, మరణించిన వ్యక్తుల పేర్లపై అనధికారిక చెల్లింపులను అరికట్టడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. టీజీ ఆన్‌లైన్ సహకారంతో రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా ముఖ గుర్తింపు విధానం, బయోమెట్రిక్ వేలిముద్రల ఆధారంగా లబ్ధిదారుల ధృవీకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు మరియు బిల్ కలెక్టర్లు ఈ ప్రక్రియను నిర్వహించనున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకే వెళ్లి ధృవీకరణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ జీవన నిర్ధారణ కార్యక్రమం మే 15 నుంచి ప్రారంభమై జూన్ 15 నాటికి పూర్తవుతుందని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా ముఖ గుర్తింపు లేదా వేలిముద్రలు సరిపోని సందర్భాల్లో ప్రత్యేక జాబితా రూపొందించి తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ, డీపీఎం, టీజీ ఆన్‌లైన్ ప్రతినిధులు పాల్గొని సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు.



# భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం

- నీలం మధు కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

నీలం మధు – కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు – కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- కమటం వెంకటేశ్వర్రావు

సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 15, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (కోపరేటివ్ సొసైటీలకు) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, డిమాండ్ చేస్తూ ఈరోజు అశ్వాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ,ఘా×ఖూ. రైతు సంఘం, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈనెల 14, 15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని, ఈ పిలుపులో భాగంగా ఈరోజు అశ్వాపురం మండలంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండలాలను నియ మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే రాష్ట్రంలోని 908. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నామినేటెడ్ పాలక మండలనీ నియమించాలని గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లను ఇవాళ పాలక పార్టీ కాంగ్రెస్



సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవాలని చూస్తుందని. అన్ని ప్రాంతాల నుంచి సేకరించాలని లేనియెడల ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నామినేటెడ్ వ్యవస్థకు పూర్తిస్థాయి చట్టబద్ధత లేదని రాజ్యాంగంలోని ఆర్టికల్.243,ఎ. ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చూడాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆంతనేని సురేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నెల్లిపాక సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కమటం సురేష్,ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు, జక్కుల రామచంద్రరావు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,ఈనపల్లి పవన్ సాయి, కొత్తపల్లి సీతారాములు, అక్కెనపల్లి నాగేంద్రబాబు, కణితం ఉపేందర్, తెల్లం వెంకటరమణ, తెల్లం రాజు, బండ్ల తిరుపతయ్య, చెలికాని శ్రీనివాస్, గద్దల రాము, కంచర్ల మురళి, జూ×ఘా×ఖూ. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్ / నేషనలిస్ట్ వాయిస్ :**

నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# మూడు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**వెల్గటూర్ మే15 (నేషనలిస్ట్ వాయిస్)**

మూడు గ్రామాల ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని స్తంభంపల్లి సర్పంచ్ భూపెల్లి రాజయ్య, బీరుసాని సర్పంచ్ కారుకూరి శరణ్య చంద్రశేఖర్, వెంకటాపూర్ సర్పంచ్ బిల్లకూరి తిరుపతి కలిసి జగిత్యాల నుండి లక్షేటిపేట వరకు వెళ్లి తిరిగి జగిత్యాలకు చేరే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల డిపో మేనేజర్ కల్పనా కి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి, వారం రోజులలో సర్వే నిర్వహించి బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# మున్సిపాలిటీ పారిశుద్ధ్య పనులపై మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక దృష్టి

- 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మురుగు కాలువల పూడికతీత.

- క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించిన చైర్మన్, కమిషనర్.

**పెబ్బేరు, మే15 నేషనలిస్ట్ వాయిస్**

పట్టణ అభివృద్ధి, పారిశుధ్య మెరుగుదలే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రగతి ప్రణాళిక' మున్సిపాలిటీలో ముమ్మరంగా సాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని ప్రధాన రహదారి రెండువైపులా ఉన్న మురుగు కాలువల్లో మూడు సంవత్సరాల నుంచి పేరుకుపోయిన చెత్తను, పూడికను తొలగించే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఖాజా ఆరిఫ్ ఉద్దీన్ తో కలిసి స్వయంగా పరిశీలించారు. వార్డుల్లో పర్యటించిన చైర్మన్, పారిశుధ్య కార్మికులతో కలిసి కాలువల శుభ్రత పనుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నదే ఈ 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయడం వల్ల నీరు నిలిచిపోయి దోమలు ప్రబలుతున్నాయని, ప్రజలు సామాజిక బాధ్యతగా చెత్తను కాలువల్లో వేయరాదని కోరారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి రోజూ ఒక నిర్దేశిత లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పర్వీన్ షకీల్, మంగరాయి మన్యం, వర్క్ ఇన్స్పెక్టర్ ఎల్లస్వామి , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. వార్డుల్లో నెలకొన్న ఇతర సమస్యలను కూడా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. 99 రోజుల ప్రణాళిక ముగిసేలోపు పట్టణాన్ని 'క్లీన్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.



# మల్యాలలో ఆత్మీయ అభినందన సభ

## ఉమాదేవి, మునేష్, రాజేందర్, మనోజ్‌రెడ్డిలకు సత్కారం

**పెద్దపల్లి జిల్లా: 15 మే 2026 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో ఇటీవల డాక్టరేట్ పొందిన ఇటిక్యాల ఉమాదేవి, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నియామకమైన మోడెం మునేష్, రైల్వే ఉద్యోగిగా ఎంపికైన గడబోయిన రాజేందర్, భారత ఆర్మీలో ఉద్యోగం సాధించిన ఏరెడ్డి మనోజ్‌రెడ్డి తదితర చిన్ననాటి మిత్రులకు శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అభినందన సభలో బసవత్తుల జ్ఞానేంద్రాచారి, అరెల్లి శ్రీనివాస్, ఎండీ హజరత్, నల్ల జ్యోష్నాదేవి, గడ్డం భాగ్యలక్ష్మి, భూపతి హరిత, మారం శిరీష, ఉప్పుల పద్మ తదితరులు పాల్గొని డాక్టరేట్, ఉద్యోగాలు సాధించిన మిత్రులను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి, జ్ఞాపిక సీల్డ్‌లను అందజేసి ఘనంగా అభినందించారు. సన్మానం పొందిన వారు శాలువాలు, పూలమాలలు, సీల్డ్‌లతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. వారి విజయాలను కొనియాడుతూ పలువురు మాట్లాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, చిన్ననాటి మిత్రులు విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదగడం గ్రామానికి గర్వకారణమని అన్నారు. డాక్టరేట్ సాధించిన ఉమాదేవి పరిశోధన రంగంలో, ఉపాధ్యాయునిగా నియమితులైన మునేష్ భావితరాల నిర్మాణంలో, రైల్వే ఉద్యోగం పొందిన రాజేందర్ ప్రజా సేవలో, దేశ రక్షణకు ఎంపికైన మనోజ్‌రెడ్డి సైనిక సేవలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. సన్మానం పొందిన వారు మాట్లాడుతూ, చిన్ననాటి మిత్రుల ఆప్యాయత, ప్రోత్సాహం మరువలేనివని తెలిపారు. ఈ అభినందన తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేలా నిజాయితీగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమం అనంతరం శాలువాలు, జ్ఞాపిక సీల్డ్‌లతో సత్కరించిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి పరస్పరం శుభాకాంక్షలు పంచుకున్నారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన టీఆర్ఎస్ నాయకులు

**పెబ్బేరు మే15 నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామ పరిధిలోని చింతల చెరువుకుంట ఆంజనేయస్వామి చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు టీఆర్ఎస్ పార్టీ తరఫున బీసీ జిల్లా అధ్యక్షుడు జయంతి నాయుడు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల తీవ్రత మధ్య కష్టపడి పనిచేస్తున్న కూలీలకు ఉపశమనం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గత 13 వారాలుగా ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పేస్లిప్‌లు ఇవ్వలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నా, కూలీల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో ప్రస్తుతం ఇస్తున్న రూ.300 కూలీ సరిపోవడం లేదని తెలిపారు. ప్రతి కుటుంబానికి 100 రోజుల పనిదినాలు కూడా చాలడం లేదని, శారీరకంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ నడవలేని స్థితికి చేరుకుంటున్నామని కూలీలు వాపోయారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు జయంతి నాయుడు, రాష్ట్ర నాయకురాలు అవపురం కళ్యాణి, అంజనేయులు, వెలగొండ సంధ్య, గ్రామ యువకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మెగా పీటీఎంలు, బడిబాట విజయవంతం

## విద్యా వారోత్సవాల్లో భారీగా తల్లిదండ్రుల భాగస్వామ్యం

**పెద్దపల్లి జిల్లా: 14 మే నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా జిల్లాలో నాలుగవ రోజు నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి శారద తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో మొత్తం 510 పాఠశాలలు, కళాశాలల్లో మెగా పీటీఎంలు నిర్వహించగా, 4,395 మంది తల్లిదండ్రులు, 534 మంది పూర్వ విద్యార్థులు, 771 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 128 కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యా అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 2,122 మంది విద్యార్థులు పాల్గొని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పొందినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆరోగ్యకర జీవనశైలిపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో 68 వంటల పోటీలు నిర్వహించారని, వైద్య శిబిరాలు కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు భాగస్వామ్యం కావడం అభినందనీయమని, విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని డీఈఓ జి శారద అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.




# విద్యా వ్యవస్థను కూని చేస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం

- ఖబర్దార్ బిజెపి ఖబర్దార్ మోదీ

**పెబ్బేరు మే15 నేషనలిస్ట్ వాయిస్**

చీజుజు 2026 పరీక్ష పత్రం కారణంగా పరీక్షలు రద్దు కావడంతో దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు తీవ్ర గందరగోళం మరియు మానసిక ఆందోళనకు గురయ్యారు గత10 ఏండ్ల బిజెపి పాలనలో ఇప్పటికే 89 సార్లు వివిధ పరీక్షా పత్రాలు లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఈ లీక్ కుంభకోణాలను ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వానికి నిరసనగా పెబ్బేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ సుగూరు శివ, యువజన కాంగ్రెస్ నాయకులు నరేష్ యాదవ్, అసద్,సాయి గౌడ్ యువకులు పాల్గొన్నారు.






# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**


పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ తండ్రి చెన్నప్ప, ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ ఆంజనేయులు , కార్యదర్శిగా కృష్ణయ్య బాలయ్య, కోశాధికారిగా నందమోని వెంకటయ్య కరెన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు అనంత ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి శ్రీనివాసులు, బి సైదులు, డి కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, సంఘం సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన

**పెబ్బేరు, మే11 నేషనలిస్ట్ వాయిస్**

ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు శాఖ గ్రంథాలయం యందు శుక్రవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అతి శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ పుస్తకాల వల్ల ఎంతో మేధాశక్తి పెంపొందించుకోవచ్చని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను ప్రజల సద్వినియోగం చేసుకొని , విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఆయన వివరించారు. గ్రంథాలాయలు గ్రామీణ ప్రాంతాలకు దిక్సూచి లాంటివి అని, చదువుకోడానికి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఈ గ్రంథాలయాలు ఎంతో తోడ్పాటు నీ స్త యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైబ్రరీయన్ శ్రీమతి జ్యోతి, సిబ్బంది జి. గాంధీ పాఠకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్ల స్వామి, లోకేష్, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాల ద్వారానే పేదల సమస్యలు పరిష్కారం

**పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి**

**ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలి**

**సభ్యత్వ నమోదు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి**

**గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి**

**ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే**

**భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా ఉద్యమాలను ఉధృతం చేయాలి**

**కార్యకర్తలు ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

జూలూరుపాడు/అన్నపురెడ్డిపల్లి: ప్రజా పోరాటాల ద్వారానే పేదల సమస్యలు పరిష్కారమవుతాయని, ఆ దిశగా పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జూలూరుపాడు, అన్నపురెడ్డిపల్లి మండల కౌన్సిల్ సమావేశాలు శుక్రవారం ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రజల పక్షాన ఉండి పోరాటాలు నిర్వహించడంలో సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను అత్యంత త్వరితగతిన పూర్తి చేసి, గ్రామ కమిటీలను బలోపేతం చేయాలని నిర్దేశించారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై మరిన్ని ఉద్యమాలు చేపడతామని, కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని ఆయన కోరారు. సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, జూలూరుపాడు మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్ రావు, చంద్రుగొండ మండల కార్యార్షి బొర్రా కేశవరావు, అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శి ఊకే నారాయణ, జిల్లా సమితి సభ్యులు నాగుల్ మీరా, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ స్థాయిలో కరీంనగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

**- జిల్లా గ్రంథాలయం ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ**

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవం**

**- హాజరైన నగర మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, అడిషనల్ కలెక్టర్**

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

హైదరాబాద్ స్థాయిలోనే కరీంనగర్ జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు, వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితిని తగ్గించేలా జిల్లాలోనే ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయ సంస్థ ద్వారా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కలెక్టర్, పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందన్నారు. యువతలో రీడింగ్ కల్చర్ మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో చేపట్టిన జిల్లా గ్రంథాలయానికి నూతన భవనం సిద్ధమైందని వెల్లడించారు. త్వరలోనే భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ అవసరం ఉన్నా తమను సంప్రదించవచ్చని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని చెప్పారు గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్‌లి మాట్లాడుతూ చదువుకు మనిషి గౌరవాన్ని, ఆర్థిక స్థితిగతులను మార్చగల శక్తి ఉందని అన్నారు. గ్రంథాలయం నాలెడ్జ్ హబ్‌లా పనిచేస్తోందని, విద్యార్థులు, నిరుద్యోగులు






దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలి మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను చదువుకునే రోజుల్లో నిత్యం పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని చెప్పారు. పలువురు గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు. జిల్లా కలెక్టర్, మేయర్, సుడా చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కలిసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల సౌకర్యార్థం పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన 8 కూలర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓకే మహేశ్వర్ స్థానిక కార్పొరేటర్ పడాల శ్రీజ, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సరిత, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీని కలిసిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

భద్రాచలం హైదరాబాదులోని లకిడికపూల్ లో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర పోలీస్ హెడ్క్వార్టర్స్ లో నూతన డీజీపీగా చార్జ్ తీసుకున్నటువంటి సి వి ఆనంద్ ని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి సాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివిరామిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత తాండ్ర నారాయణరావు భార్య తాండ్ర లలితాదేవి మృతి పట్ల సంతాపం తెలిపిన

**రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

ములకలపల్లి మండలం, పాగళ్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ లికాంగ్రెస్ నాయకులు దివంగత తాండ్ర నారాయణరావు సతీమణి తాండ్ర లలితాదేవి ఇటీవల మరణించారు పాగళ్లపల్లి గ్రామంలోని ఆమె స్వగృహానికి లిరాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వెళ్లి, ఆమె లికుమారులు తాండ్ర దిలీప్, ఎన్.ఆర్.ఐ , టి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత తాండ్ర వెంకటేశ్వరరావు, ములకలపల్లి సొసైటీ అధ్యక్షులు నడిపల్లి సునంద, అల్లుడు నడిపల్లి నవీన్, కుటుంబ సభ్యులను పరామర్శించారు లలితాదేవి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు నరాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సూగూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు మే15 నేషనలిస్ట్ వాయిస్**

ఈరోజు సూగూరు గ్రామంలోని బోయ రామేశ్వరమ్మ w/o శ్రీనివాసులు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ డైరెక్టర్ నరసింహ నాయుడు, ఉప సర్పంచ్ హుస్సేన్, పంచాయతి సెక్రటరీ శ్యాంసుందర్ గౌడ్, వార్డు నెంబర్ మన్యం, గుణమోని స్వామి, ఫర్టిలైజర్ వెంకటేష్, విష్ణు కుమార్, ఉప్పరి మన్యం, రంగన్న, తదితరులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.





# పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్**

**పెబ్బేరు, మే15 నేషనలిస్ట్ వాయిస్**



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా పెబ్బేరు పట్టణం మరియు మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు మరియు ఇతర పశువులను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం మరియు అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పశువులను తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, వాహన తనిఖీలు మరియు రాత్రి గస్తీ నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# పశువుల రవాణాపై అప్రమత్తంగా ఉండాలి!

## - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

## - పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సుల్తానాబాద్, మే-15 నేషనలిస్ట్ వాయిస్**

బక్రీద్ పండుగ మే ఇరవై ఏడవ తేదీ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు,ఆదేశాలు జారీ చేసి, వివరాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్ట్ వద్ద అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,ప్రతి వాహనం,పశువుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అప్ర మత్తంగా ఉండాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా విధులు నిర్వహిం చాలని తెలిపారు. పండుగ సమయంలో శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని,





అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీపీ వెంట పెద్దపల్లి ఏసీపీ జి,కృష్ణ సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ తదితరులు ఉన్నారు..

# పంట అవశేషాలు కాల్చొద్దు - భూమి సారాన్ని కాపాడండి

## - వ్యవసాయ అధికారి కే.రాజు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 15.**

బయ్యారం మండలంలోని రైతులు పంట అవశేషాల నిర్వహణపై మండల వ్యవసాయ అధికారి కే.రాజు రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు పంట కోత అనంతరం మిగిలే అవశేషాలను కాల్చకుండా భూమిలోనే దున్నుకోవాలని సూచించారు.పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు.అలాగే గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు.పంట అవశేషాలను భూమిలో కలపడం ద్వారా నేలలో సేంద్రియ పదార్థాలు పెరిగి భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని,తద్వారా పంట దిగుబడులు కూడా అధికంగా వచ్చే అవకాశముంటుందని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని, ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యంత్రాలను వినియోగించుకుని పంట అవశేషాలను సేంద్రియ ఎరువులుగా మలచుకోవాలని సూచించారు.





# ఎడవల్లి కి శుభాకాంక్షలు తెలిపిన మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లౌడియా నరేష్ ఆధ్వర్యంలో నాయకుల తో

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మున్సిపాలిటీ అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ లౌడియా నరేష్,నాయకులు మలోత్ లక్ష్మణ్,కట్ట సోమయ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



# మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా సోమయ్య

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ మే15**




మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మాట్ల సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం ప్రకటించారు. రాష్ట్ర పిసిసి ఆదేశాల మేరకు జిల్లాలు మండలాలు నూతన అధ్యక్షులను ఎన్నుకొన్నారు. పార్టీకి విస్తృతంగా సేవ చేసినందుకు గాను సోమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావుకు, మండల నాయకులు జలపతి రెడ్డి, రాజన్నకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీకి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# మోడీది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు రెండు నాలుకల సర్కార్

## పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మే 15**



మోడీ సారధ్యంలో ఉన్నది డబుల్ ఇంజన్ సర్కార్ కాదు, రెండు నాలుకల సర్కార్. ఎన్నికలకు ముందు ఒకలా, ఎన్నికలు ముగిసిన తర్వాత మరోలా వ్యవహరిస్తారు. నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తవగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మరోమారు మోసం చేసింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచి అతని అవకాశ వాద రాజకీయాలను మరోసారి బహిర్గతం చేశారు. పెట్రోల్, డీజిల్ ఆరు నెలల స్టాక్ ఉందని గొప్పలకు పోయి ఇప్పుడు మళ్లీ యుద్ధమే కారణమని చెప్పడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీలుగా గెలిచి కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి ,బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు ప్రకటించారు. ఇప్పుడు ఎలా పెంచారో, ఎందుకు పెంచారో ప్రజలకు సమాధానం చెప్పాలి. అలాగే పెట్రోల్ డీజిల్ ట్యాక్స్ లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రజలపై భారం పడదని గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి, సీతక్క ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా ట్యాక్స్ లను భరించి పెరిగిన ధరలను ప్రభుత్వమే భరించాలి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటన లో పెట్రోల్ ,డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలని మోదీ చెప్పినప్పుడే ప్రజలకు అనుమానం వచ్చింది. అధికారంలో ఉండి అడ్డగోలుగా ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తున్న ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై ప్రజలు మండిపడుతున్నారు. సమీప భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విశ్వసిస్తున్నాను.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - డా.విజయ్ కుమార్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 15.**

టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, టీబీ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడాలని బయ్యారం పీహెచ్‌సీ వైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు.బయ్యారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య సిబ్బంది టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరాన్ని సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి పూర్తిస్థాయి నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమం నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తుందన్నారు.వైద్య శిబిరాన్ని ఉద్దేశించి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆకలి మందగించడం, బరువు తగ్గడం,చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలుంటే టీబీ వ్యాధిగా గుర్తించాలన్నారు.వైద్య శిబిరంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా, పంచాయతీ సెక్రటరీ రాంబాబు,కాంగ్రెస్ నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఏఎన్ఎం లు,ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతగిలి మహిళా మృతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

వడదెబ్బ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలోని వేపల గడ్డ పంచాయతీ హోలియా తండా గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన బానోత్ శాంతి ఎప్పటిలాగానే ఉదయం పొలం పనులకు వెళ్ళింది. మొక్కజొన్న పొలంలో పనిచేస్తున్న క్రమంలో విపరీతమైన ఎండ ఉండడంతో వడదెబ్బతో పొలంలోనే సొమ్మసిల్లి పడిపోయింది. గమనించిన గ్రామస్తులు ఇంటికి తీసుకువచ్చే లోపే ఆమె మృతి చెందింది. వడదెబ్బతో మహిళా మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరు శ్రీనివాస్ నియామకం

## శుభాకాంక్షలు తెలిపిన సామాజిక కార్యకర్త డా. వీరమల్లు

**నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి మే 15**

తెలంగాణ ప్రభుత్వం, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరు శ్రీనివాస్ నూతనంగా పదవి బాధ్యత లు స్వీకరించిన సందర్భంగా ఆయనను హైదరాబాద్ సెక్రటరియేట్ ఛాంబర్ లో కలిసిన ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొపెసర్. ప్రముఖ పర్యావరణ వేత్త పిట్టల రవిబాబు మాట్లాడుతూ,విదేశీ వస్త్రాలు ప్రకృతిని, పర్యావణాన్ని, భారతీయ సంస్కృతి, సప్రదాయపు విలువలను వస్త్రాలతో నాశనం చేస్తున్న సందర్భంలో మీ పదవి భాధ్యతలు దేశీయ సప్రదాయ చేనేత వస్త్రాల ఉత్పత్తి పెంచి దేశానికి చేనేత శ్రామికులకు కుటుంబాలకు బాసటగా నిలిచి, ఆర్థికంగా, సంప్రదాయంగా ఉపయోగపడేలా నిలుపుతాయని వాఖ్యణించారు. అదేవిధంగా ప్రముఖ సామాజిక కార్యకర్త.రా చెరువు పరిరక్షణ సమితి సభ్యులు బోడుప్పల్ పద్మశాలి సంఘము ముఖ్య సలహాదారులు డా.లక్ష్మివీర మల్లు నేత మాట్లాడుతూ గతకొన్ని దశాబ్దాలుగా చేనేత మగ్గం మూగబోయిందని, ఎలక్ట్రికల్ మగ్గం వచ్చాక అన్ని వర్గాలు కార్పొరేట్ వ్యవస్థ లో చిక్కుకుని చేనేత కుటుంబాలు చితికి పోయే సందర్భం. కృత్రిమ వస్త్రాలు అందంగా. ప్లాస్టిక్. ఐరన్ మొదలైన చిన్న చిన్న అలంకరణల తో చిన్నారుల అనారోగ్యం కి కారణం అవుతాయేమో అనే భయం కూడా ఉందని. కృత్రిమ వస్త్రాల వల్ల చేనేత కుటుంబాలు ఆర్థికంగా కుంటుబడిపోయాయని, ఎంతోమంది చేనేతలు అర్డర్లు లేకి, వస్త్రాలు తయారులేక,తయారు అయ్యాక అమ్మకాలు లేక కుటుంబాలు ఆర్థికంగా బతుకులు చితికి పోయి సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్. నల్గొండ. మొదలైన ప్రదేశాల్లో అనేకమంది ఆత్మహత్య చేసున్నారు ఇప్పుడు నూతన పద్మ శాలి కార్పొరేషన్ చైర్మన్ గా మన కుల వృత్తిని కాపాడే విషయంలో అత్యంత చొరవ తీసుకుని పద్మ శాలి బిడ్డల బతుకులు బాగుపడే విదంగా కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు.మా విజ్ఞప్తి కి చైర్మన్ స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి సాధ్యమైనంత మేరకు త్వరగా పద్మ శాలి కుటుంబ సభ్యుల సమస్యలు ఒక్కొక్కటిగా తీర్చే విదంగా కృషి చేస్తానని తెలిపారు.



# కేశవపట్నం బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదం రెండు వాహనాలు ఢీ తృటిలో తప్పిన ప్రాణాపాయం

**శంకరపట్నం మండలం మే 15 (నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని కేశవపట్నం బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. హుజూరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఒక వాహనం స్పీడ్ బ్రేకర్ వద్ద అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, దాని వెనుక వస్తున్న వ్యాన్ అదుపుతప్పి ముందున్న వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదం తీవ్రంగా కనిపించినప్పటికీ, డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణనష్టం తప్పినట్లు స్థానికులు తెలిపారు. ఘటన అనంతరం స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం స్థానికులు మరియు ట్రాఫిక్ సిబ్బంది వాహనాలను రహదారి పక్కకు తొలగించడంతో రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.కేశవపట్నం బస్టాండ్ పరిసర ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ రద్దీ ఉండటంతో పాటు స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.



# మోదీ ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం - రేపాకుల వెంకన్న

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 15**



ప్రధాని మోదీ అవలంబిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా మారుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ రేపాకుల వెంకన్న అన్నారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలో ధరలు పెరుగుతుండగా సమస్యలను పరిష్కరించకుండా ప్రతీ సమస్యకు కర్మ ఫలమే పరిష్కారమనే వాదనను బీజేపీకి తెరపైకి తీసుకొస్తోందని అన్నారు.సమస్యలను పరిష్కరించకుండా హిందుత్వ నినాదంతో ప్రజల మధ్య విభజన రేఖ తీసుకురావడం ద్వారా లబ్ది పొందాలనే లక్ష్యం దాగి ఉందని చెప్పారు.కేంద్రంలోని బీజేపీ సర్కార్ తన అసమర్థతతో దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందన్నారు.డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అభివృద్ధి చేయడం కాదు.. పేపర్లు లీక్ చేసి నిరుద్యోగుల గొంతు కోయడమేనా అని అన్నారు.నీట్' ప్రశ్న పత్రాల లీకేజీపై తీవ్రస్థాయిలో ఖండించారు.పరీక్షకు 42 గంటల ముందు పేపర్లు బయటకు రావడం దారుణమన్నారు. దేశవ్యాప్తంగా 23 లక్షల మంది మన రాష్ట్రంలో 70 వేల మంది విద్యార్థులు ఈ కుంభకోణం వల్ల రోడ్డున పడ్డారని అవేదన వ్యక్తం చేశారు.కేంద్రం మాత్రం ఏమీ ఎరుగనట్లు నాటకమాడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,నష్టపోయిన విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండల అధ్యక్షులుగా గెల్లు చంద్రశేఖర్ యాదవ్

**వెల్గటూర్ మే15 (నేషనలిస్ట్ వాయిస్)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మండలంలోని రాజారాం పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్ ను నియమిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు శేఖర్ యాదవ్ రాజరంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గా ప్రజలకు సేవలందించడమే కాకుండా పార్టీ కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటూ అదృష్టానికి విజయుడుగా తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు శేఖర్ యాదవ్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ కట్టిందని పార్టీ కార్యకర్తలు పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిజమైన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు పార్టీ క్యాడర్ తో పాటు నాయకులందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం అంకిత పవన్ తో పనిచేస్తానని అన్నారు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, మద్దుల గోపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పెట్రోల్ ధరల పెంపుపై తీవ్రంగా మండిపడ్డ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు - భూక్యా రవి నాయక్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,మే 15.**



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రవి నాయక్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానపరమైన లోపాల వల్ల సామాన్య ప్రజలు భారీగా నష్టపోవాల్సి వస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పులు చేస్తోంది మోదీ ప్రభుత్వమని..కానీ దానికి భారీగా మూల్యం చెల్లించుకుంటోంది మాత్రం దేశ ప్రజలని ధ్వజమెత్తారు.ప్రస్తుత ధరల పెంపు ఇప్పటికే లీటరుకు రూ.3 మేర భారం వేసి మొదటి షాక్ ఇచ్చారని,మిగిలిన వసూళ్లను రాబోయే రోజుల్లో కిస్తీల రూపంలో ప్రజల నుంచి లాక్కుంటారని రవి నాయక్ ఎద్దేవా చేశారు.ఎన్నికల సమయంలో తాత్కాలికంగా ధరలను తగ్గించి,ఎన్నికలు ముగియగానే మళ్లీ సామాన్యులను మోసం చెయ్యడం బీజేపీ ప్రభుత్వానికి అలవాటే అన్నారు.పెట్రోల్,డీజిల్‌తో పాటు కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరల పెంపును కూడా రవి నాయక్ తీవ్రంగా తప్పుబట్టారు.

# రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

శుక్రవారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ జాస్తి పల్లి గ్రామ వస్తులైన దేవుళ్ళ కృష్ణయ్య బుచ్చమ్మ వారి మనవడు వంశీకృష్ణ - విజయలక్ష్మి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



# బిఎస్ రామయ్య నగర్ కొమరం భీమ్ సొసైటీ అక్రమాలపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఉన్నతాధికారులు - చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు

**హైకోర్టులో కేసు పెండింగ్ ఉన్నప్పటికీ టీజీఎండిసి పిఓ కోర్టును ధిక్కరించి ఆన్లైన్ చేపడుతున్నారు**

**ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు ఎలకం రామకృష్ణ దొర గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం దొర ఆరోపణ....?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 15.**

చర్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళా ఇసుక సొసైటీ సభ్యత్వం గల సభ్యులతో సమావేశం గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మరియు ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు ఎలకశీ రామకృష్ణ మాట్లాడుతూ చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ బిఎస్ రామయ్య నగర్ శ్రీ కొమరం భీమ్ ఆదివాసి మహిళ ఇసుక సొసైటీలో గతంలో అనేక అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేసినప్పటికీ డి సి ఓ ఆఫీస్ నుండి వచ్చిన అధికారులు ఇప్పటివరకు విచారణ రిపోర్టును మరియు ఆ కమిటీ రద్దు చేయాలని కలెక్టర్ కి ఐ టి డి పి ఓ కి ఫిర్యాదు చేసి ఉన్నామని.. మ్యాక్స్ సొసైటీ పేరుతో విచ్చలవిడిగా గిరినేతర బ్రోకర్ల రేసింగ్ కాంట్రాక్టర్లు జోక్యం చేసుకుంటూ వాళ్లకు ఇష్టం వచ్చినట్లుగా వారికి అనుకూలంగా ఉన్న వర్గానికి సపోర్ట్ చేస్తూ మొత్తం సభ్యత్వం గల సభ్యులకి మాత్రం సమాచారం ఇవ్వకుండా గొడవలకు ఆస్కారం ఇస్తున్న బ్రోకర్ల గిరిజనేతరులను తరిమికొట్టాలని వీరి వలెనే ప్రశాంతంగా ఉన్న ఆదివాసి పల్లెలు ఇసుక పేరుతో గిరిజనేతరులు పల్లెల్లో స్వరబడి గ్రూపులుగా విడదీసి గొడవలకు ఆజ్యం పోస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు కేస్ నెంబర్. 2713.. 2026 కేసు పెండింగ్లో ఉన్నప్పటికీ కొమరం భీం ఆదివాసి మహిళ ఇసుక సొసైటీ కి టీజీఎండిసి పిఓ ఆన్లైన్ పెట్టడంలో ఆంతర్యం ఏమిటి.. ప్రస్తుత కమిటీపై గతంలో టీజీ ఎండిసి పిఓకి మైనింగ్ ఏడి కి సభ్యత్వం గల సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ ఫిర్యాదులను ఏమాత్రం పట్టించుకోకుండా గిరిజనేతర బ్రోకర్లకు సపోర్ట్ చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు ఈ యొక్క కార్యక్రమంలో ఎలకం ఆదినారాయణ సోడి సురేష్. పోడియం జ్యోతి. రేస్త్రుఝు తులసమ్మ. పూణెం వరప్రసాద్. వుయిక సంగీత. రేగా పార్వతి. సోడి దేవి. పోడియం వీరమ్మ. సబ్కా దేవి.. ఎలకం ఈశ్వరి.. పోడియం సరస్వతి. రేగ ఆంధ్ర అయ్య.. ఎలగల త్రిమూర్తులు పాల్గొన్నారు.



# పెట్రోల్ ధర పెంపు, నీట్ పేపర్ పైసిపిఐ తీవ్ర నిరసన!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి అంబేద్కర్ చౌక్ లో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ ధర పెంపు, నీట్ పేపర్ లీక్ పై నిరసన తెలిపారు. పెట్రోల్ లీటర్కు రూ. మూడు చొప్పున పెంచిన ధరను తగ్గించాలని, నీట్ పేపర్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, నీట్ రద్దు వల్ల నష్టపోయిన ప్రతి విద్యార్థికి ఎన్ టి ఏ నుంచి రూ. లక్ష నష్టపరిహారం ఇప్పించాలని నినాదాలు చేశారు. సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, పశ్చిమాసియాలో యుద్ధం ఉన్న ధరలు పెంచబోమని చెబుతూ వచ్చిన కేంద్రం ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే పెట్రోల్ ధర రూ. మూడు పెంచి ప్రజలను నిలువున మోసం చేసిందన్నారు. ఇప్పటికే వాణిజ్య సిలిండర్ పై ఏకంగా రూ. 993 పెంచడమే గాక వంట గ్యాస్ కూడా సరఫరా లో విఫలమైందన్నారు. అవసరానికి సరిపడా వంట గ్యాస్ ఇవ్వటం లేదన్నారు. ఇప్పుడు పెట్రోల్ ధర రూ. మూడు పెంపుతో నిత్యవసరం వస్తువుల ధరలు పెరిగి సామాన్యునిపై భారం పడుతుందని, ధరలను తగ్గించాలన్నారు. నీట్ పరీక్ష పత్రం లీక్ తో కష్టపడి చదువుకున్న విద్యార్థుల బతుకులు ఆగమయ్యాయి అన్నారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు రెక్కలు ముక్కలు చేసుకుని తమ పిల్లలకు రూ. లక్షలు అప్పు తెచ్చి కోచింగ్ ఇప్పించాలని నీట్ రద్దుతో వారిపై మళ్లీ కోచింగ్ భారం పడనుందని, ఎన్టిఏ నుంచి ప్రతి విద్యార్థికి రూ. లక్ష నష్టపరిహారంగా ఇప్పించాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్ ప్రభుత్వంగా మారిందన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా నేతలు కళావతమ్మ విజయుడు రవీందర్ గోపాలు లక్ష్మీనారాయణ జయమ్మ శిరీష కృష్ణయ్య చందు వెంకటేష్ ఎర్రన్న శ్యాంసుందర్ వంశీ కుమార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

## ఎనిమిది క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**హుజూరాబాద్ మే 15 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

హుజూరాబాద్ పట్టణంలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న ఒక కిరాణా దుకాణంపై దాడి చేసి ఈ బియ్యాన్ని పట్టుకున్నట్లు టౌన్ సీఐ టి. కరుణాకర్ వెల్లడించారు.

**నమ్మదగిన సమాచారంతో దాడులు**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని కె. రమేష్ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన దాదాపు ఎనిమిది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైంది.

**కేసు నమోదు అధికారుల హెచ్చరిక**

స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని నిబంధనల ప్రకారం సివిల్ సప్లై శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు రమేష్‌పై 6ఏ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు. ఈ దాడుల్లో సివిల్ సప్లై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల వినోద్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేసే బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, విక్రయించినా లేదా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అక్రమ నిల్వలపై ప్రజలు సమాచారం అందించాలని కోరారు.



# సీఐటీయు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**- ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ“ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి**

**- దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 15 (నేషనలిస్ట్ వాయిస్)**

సీఐటీయు ఆధ్వర్యంలో మంచిర్యాల సిఐటియు కార్యాలయం వద్ద ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాష్ట్ర సదస్సు నో ఉద్దేశించి నిద్రించిన గోడ పతులను శుక్రవారం విడుదల చేశారుపఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై మే 17న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగులింగంపల్లి, హైదరాబాద్ నందు ఈ సదస్సు జరుగుతుందనీ,ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎలమారం కరీం మాజీ ఎంపీ హాజరౌతున్నారనీ తెలిపారు. ఈ సదస్సుకుజిల్లాలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మౌలాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు నాయకులు శ్రీధర్, సుధాకర్ రెడ్డి, సంతోష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుస్తక ప్రదర్శన

**- విద్యా వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయోత్సవం**

**- ‘ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక‘లో భాగంగా ఐదో రోజు కార్యక్రమాలు**

**- ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి 15 మే (నేషనలిస్ట్ వాయిస్ )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న “ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక“ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “విద్యా వారోత్సవాల్లో“ భాగంగా ఐదో రోజు అయిన శుక్రవారం ఉదయం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలో గ్రంథాలయ ఉత్సవం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. గ్రంథాలయ ఇన్చార్జి, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

**- డిపార్ట్మెంట్ల వారీగా పుస్తకాల ప్రదర్శన**

విద్యా వారోత్సవాలలో భాగంగా చేపట్టిన గ్రంథాలయ ఉత్సవంలో సబ్జెక్టుల వారీగా డిపార్ట్మెంటల్ లైబ్రరీలను పుస్తక ప్రదర్శనగా ఉంచారు. అంతేకాకుండా కళాశాల లైబ్రరీలోని వివిధ అకాడమిక్ పుస్తకాలతో పాటు కాంపిటీటివ్ బుక్స్ ను కూడా ప్రదర్శనగా ఉంచి ఈ కార్యక్రమంలో విలేకరులను కూడా భాగస్వామ్యం చేశారు. కళాశాలలో గల పుస్తక వనరులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థినుల భద్రతే లక్ష్యం

## ఎస్‌సీఎస్‌సీ 'సురక్షా కవచ్' హ్యాండ్‌బుక్ ప్రారంభం

**హైదరాబాద్ మే 15 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

కళాశాల విద్యార్థినుల భద్రత, మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సును మెరుగుపరిచే లక్ష్యంతో సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సొసైటీ "సురక్షా కవచ్ అనే విశిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించింది. యువతలో మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించడం, ఒత్తిడిని జయించడం మరియు సురక్షితమైన క్యాంపస్ సంస్కృతిని నిర్మించడం ఈ హ్యాండ్‌బుక్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రారంభోత్సవ వేడుకకు పోలీసు ఉన్నతాధికారులు, విద్యావేత్తలు మరియు సినీ ప్రముఖులు హాజరయ్యారు.

**భావోద్వేగ శ్రేయస్సు ముఖ్యం: సీపీ డాక్టర్ ఎం. రమేష్**

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, యువతలో పెరుగుతున్న ఒంటరితనం, ఒత్తిడిని అధిగమించడానికి బహిరంగ సంభాషణలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. డ్రగ్స్ నెట్‌వర్క్‌ల పట్ల పోలీసులు కఠినంగా ఉన్నారని, అయితే నేరాల నివారణలో విద్యార్థులు, సమాజం మద్దతు కీలకమని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు తమ సమస్యలను తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులతో పంచుకోవాలని పిలుపునిచ్చారు.

**సామాజిక బాధ్యత మరియు అవగాహన:**

ప్రముఖ నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ తోటివారి ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల లక్ష్యాల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలక్రిష్ణ రెడ్డి క్యాంపస్‌లలో మానసిక ఆరోగ్య సహాయ వ్యవస్థలు, ర్యాగింగ్ నిరోధక చర్యల ప్రాముఖ్యతను వివరించారు. మైక్రాన్ టెక్నాలజీ ప్రతినిధి వైశాలి సాగర్ విద్యార్థులందరితో ఎప్పుడూ మౌనంగా ఉండవద్దుఅని ప్రమాణ స్వీకారం చేయించారు.

**భద్రతా యంత్రాంగాల బలోపేతం:**

సైబరాబాద్ మహిళా, శిశు భద్రతా విభాగం డీసీపీ కె. సృజన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో మాదకద్రవ్య నిరోధక కమిటీల ఎ డి సి ఏర్పాటు, విద్యార్థుల భద్రతా క్లబ్‌లను బలోపేతం చేయడం పోష్ పోక్సో మార్గదర్శకాల అమలుపై దిశానిర్దేశం చేశారు. ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మి శ్రీవాస్తవ క్షేత్రస్థాయిలో ఈ భద్రతా క్లబ్‌ల నిర్వహణపై విద్యార్థులతో చర్చించారు. 'పాఠశాల' బృందం నిర్వహించిన దేశభక్తి గీతాల ఆలాపనతో కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వనితా దట్ల, చేతనా కాసం, శ్రీవిద్యా రెడ్డి వంటి ప్రముఖులు పాల్గొని యువత రక్షణలో పోలీసు-సమాజ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.






# హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్,కి పద్మశాలి సంఘం ఘన సత్కారం

**హుజురాబాద్ మే 15 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం బి.సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం రూరల్ సిఐ శ్రీనివాస్, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బోకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల బదిలీపై హుజురాబాద్ రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గతంలో ఇక్కడే టౌన్ ఎస్ఐగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. వృత్తిరీత్యా ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందించిన అధికారిగా ఆయనకు మంచి పేరు ఉందని కొనియాడారు. రాబోయే కాలంలో కూడా అదే స్ఫూర్తితో సామాన్య ప్రజల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగే విధంగా తోడ్పాటు అందించాలని వారు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో సిఐ తమ సంఘం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ అభినందన కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి శ్రీనివాస్, బి.సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్, రమేష్, ఓదెలు, నడిగోటి రమేష్, చంద్రమౌళి, కొలిపాక క్రాంతి కుమార్, ప్రవీణ్, పంజాల వెంకటేశ్వర్లు, సల్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపై కీలక చర్చ

### బక్కని నరసింహులతో వనమా వాసు భేటీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**




తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ బాధ్యుడు, పార్టీ రాజకీయ వ్యవహారాల మండలి సభ్యుడు బక్కని నరసింహులను వనమా వాసు మర్యాదపూర్వకంగా కలిసి ఖమ్మం జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్రంగా చర్చించినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహిం చడం, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని పెంపొందించడం వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకు న్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ఉద్యమాత్మకంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని కూడా చర్చించారు. రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్య మరింత చురుకుగా ఉండాలని ఈ భేటీలో సూచించినట్లు తెలిసింది. ఈ సమావేశం ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలకు కొత్త దిశను చూపుతుందని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి ఇది కీలక మలుపు కానుందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మంత్రి తుమ్మల ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు కార్యకర్తలు ఉద్యోగులు

### మంత్రిగా తుమ్మల నలభై ఏళ్ల ప్రస్థానం సందర్భంగా తుమ్మల నీ కలిసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**


..శ్రీ రామచంద్రుడు ఆశీర్వాదంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసే భాగ్యం దక్కింది ..ఖమ్మం ప్రజలు ఇచ్చిన గౌరవం ప్రతిష్ట కీర్తి నిలబడేలా నా రాజకీయం తప్ప తల దించే పని చేయను..కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా పేదలు బడుగు వర్గాల వారికి మా కార్యాలయం ఎదురు చూస్తుంది..నా కోసం నా కుటుంబం కోసం పని చేయను ..నన్ను అక్కున చేర్చుకున్న ప్రజల కోసం చివరి శ్వాస వరకు.పనిచేస్తా.శాలువాలతో బోకేలతో నాకు సంతృప్తి ఉండదు నా మనుషులు శభాష్ అనేలా పేరు తెచ్చుకుంటే నాకు సంతృప్తి.మీరు రూమర్స్ నమ్మొద్దు నేను మొహం మీద అనే అలవాటు ఎందుకంటే నా మనుషులు ఇంకా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని నా తపన.. నిజాయితీ నిబద్ధత గల నాయకులకు ప్రజల ఆదరణ ఉంటుంది నిజాయితీగా తుమ్మల మనుషులుగా మంచి పేరు తెచ్చుకోవాలి



# జిల్లాలో ఇండ్ల గణన ప్రక్రియకు ప్రజలు సహకరించాలి

### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఖిమ్యా నాయక్

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో 2027 జనగణనలో భాగంగా మే 11 నుండి ఇంటింటి గణన కార్యక్రమం ప్రారంభమైందని, ఇందుకోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించి, ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఖిమ్యా నాయక్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ గణనలో భాగంగా ప్రతి ఇంటి పరిస్థితి, ఇంటి నిర్మాణ స్వభావం, గదుల సంఖ్య, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్, వంట ఇంధనం ఎల్పిజి కట్టెలు, విద్యుత్) వాహనాలు, ఇంటర్నెట్ సదుపాయం వంటి వివరాలను సేకరిస్తారని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యుల వివరాలు, మొబైల్ ఫోన్లు, టెలివిజన్, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ తదితర గృహోపకరణాల వివరాలను కూడా నమోదు చేయనున్నట్లు చెప్పారు. మొత్తం 33 ప్రశ్నల ద్వారా ఇంటి వివరాలను సేకరించే ఈ ప్రక్రియలో అధికారులు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాచారం అందించాలని సూచించారు. జనగణనలో భాగంగా ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రభుత్వ అధికారిక గుర్తింపు కార్డు ఉంటుందని సూచించారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందుబాటులోకి వచ్చి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ సహకరించి గణన ప్రక్రియను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ విజ్ఞప్తి చేశారు.

# అసంపూర్తిగా డ్రైనేజీ పనులు రోడ్ పైకి వస్తున్న మురుగునీరు

### దోమలు ఈగలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 15, పినపాక ప్రతినిధి**

అశ్వాపురం: వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలని ఈరోజు ఆర్ అండ్ బి సూపరిండెంట్ ని కలిసిన సర్పంచ్ మరి సంధ్యమల్లారెడ్డి, ఉపసర్పంచ్ శివారెడ్డి మొండికుంటలో మెయిన్ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ పనుల అసంపూర్తిగా వదిలేయడంతో మురుగునీరు నిలుస్తున్నదని . దీనికి తోడు పారిశుధ్య పనులు చేయడం కుదరకపోవడంతో దోమల బెడద ఎక్కువయింది. వచ్చేది వానకాలం వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది సంబంధిత డ్రైనేజీ గుత్తేదారు పనులను మధ్యలోనే ఆపేయడంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. అసంపూర్తిగా నిలిచిన డ్రైనేజీ పనులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా గుత్తేదరు కానీ అధికారులు గాని పట్టించుకోవడంలేదని వాపోతు వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలని ఈరోజు మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి మరియు ఉపసర్పంచ్ శివారెడ్డి ఆర్ అండ్ బి సూపరిండెంట్ ని కలిసి మెమొరండం అందజేశారు.



# కాన్‌క్లేవ్ 2026లో పాల్గొన్న త్రి వేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డా. జి. వీరేంద్ర చౌదరి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**




హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కాన్‌క్లేవ్ 2026 కార్యక్రమంలో త్రివేణి టాలెంట్ స్కూల్స్ డైరెక్టర్ డా. జి. వీరేంద్ర చౌదరి ప్రముఖ ప్రజా ప్రతినిధులు మరియు సమాజ నాయకులతో సత్సంబంధాలను నెలకొల్పారు. "తెలంగాణ: ఎ డికేడ్ ఫ్రమ్ నౌ" అనే ప్రధాన అంశంతో జరిగిన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో ఆయన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (పారుదల, కమాండ్ ఏరియా అభివృద్ధి, ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి), శ్రీమతి కె. కవిత (తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు), మరియు శ్రీ రాజు వనపాల (వే2న్యూస్ వ్యవస్థాపకుడు & సీఈఓ)లను కలుసుకుని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా సమాజాభివృద్ధి, విద్యా ప్రగతి, యువత సాధికారత మరియు తెలంగాణ భవిష్యత్ దిశపై సార్థక చర్చలు జరిగాయి. డా. జి. వీరేంద్ర చౌదరి ఈ సమావేశం దూరదృష్టి గల నాయకత్వం, సామాజిక బాధ్యత, మరియు ప్రజా సంక్షేమం పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలిచింది.త్రివేణి టాలెంట్ స్కూల్స్ తరపున ఈ విశిష్ట సమావేశం సంస్థకు గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా, భవిష్యత్‌లో విద్యా మరియు సామాజిక రంగాల్లో మరింత సేవలందించేందుకు ప్రేరణనిచ్చే ఘట్టంగా నిలిచింది.

# గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

### - కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 15**

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కి చెందిన గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 588/600 మార్కులతో కారింగు దీక్షిత మునుగోడు నియోజకవర్గం మొదటి ర్యాంకును సాధించినందులకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛమును అందించి ఘనంగా సన్మానించి, అభినందించారు. అలాగే 580 మార్కులు సాధించిన శిరంశెట్టి అక్షరను, 579 మార్కులు సాధించిన కందుల దివ్యను,575 మార్కులు సాధించిన తుమ్మల జయశ్రీని,573 మార్కులు సాధించిన ఆలేటి శిరీషను, 572 మార్కులు సాధించిన భూతరాజు ఐశ్వర్యను,571 మార్కులు సాధించిన నారాబోయిన కుమార స్వామి నీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ విద్యాసంస్థలు గత సంవత్సరం 590 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకులు సాధించి,మళ్లీ ఈ సంవత్సరం కూడా 588 మార్కులను సాధించి మునుగోడు నియోజకవర్గం లో మొదటి స్థానంలో ఉండడం గర్వకారణం అని అన్నారు. విద్యార్థులందరూ బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పుట్టిన ఊరుకు,కన్న తల్లిదండ్రులకు,చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్న గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయ బృందంను అభినందించారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వి హనుమంతరావు ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సలహాదారుడిగా నూతనంగా నియమించబడిన వి హనుమంతరావు ను హైదరాబాద్ సచివాలయంలోని వారి కార్యాలయంలో కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పి ఏ సి ఎస్ అధ్యక్షులు టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, ధనియాకుల హనుమంతరావు, ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, గబ్రు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని నమ్ముకునిపార్టీ సిద్ధాంతాలకు పనిచేసే వారికి, ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి విలువలతో కూడిన రాజకీయ నిస్వార్థ సేవలు చేసే వారికి రాజకీయ పదవులు తప్పకుండా వస్తాయని, అంతేగాని చెట్ల పేరు చెప్పుకొని కాయలమ్ముకునే నాయకులను ప్రజలు నమ్మే స్థితిలో లేరని హనుమంతరావు వ్యాఖ్యానించారని నాయకులు తెలిపారు.



# అక్రమంగా తరలిస్తున్న 50 పశువులు స్వాధీనం

## - ఇద్దరు డ్రైవర్లు అదుపు లోకి

## ఐదు పశువులు మృతి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

తెల్లవారుజామున అక్రమంగా , పశువులను బంధించి ఒరిస్సా నుంచి హైదరాబాదుకు తరలిస్తున్న లారీ నెంబర్ టీ ఎస్ 07యు జి 2559 లారీ డ్రైవర్ షేక్ జమీల్ ను మరియు తుని నుండి జనగాం కు పశువులను బంధించి తరలిస్తున్న టాటా ఎంట్రా , ట్రాలీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూసి 4501 , ట్రాలీ డ్రైవర్ కోన ముస్లి , తిరుమలాయ పాలెం ఎస్సై మరియు సిబ్బంది సుబ్లేడ్ క్రాస్ రోడ్డు వద్ద పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన లారీను,లారీ డ్రైవర్ను, టాటా ఎంట్రా డ్రైవర్ను , టాటా ఏంట్రా వెహికల్ను అదుపులోకి తీసుకొని విచారించగా లారీలోని పశువుల ట్రాన్స్పోర్టర్ శేఖర్ గౌడ్ అని మరియు టాటా ఎంట్ర వెహికల్ లోనీ పశువుల ట్రాన్స్పోర్టర్ రాంప్రసాద్ అని తెలియపరిచినారు.లారీలో 40 పశువులు మరియు ట్రాలీలో పది పశువులు ఉన్నాయి. లారీలోని ఐదు పశువులు చనిపోగా తిరుమలాయపాలెం వెటర్నరీ డాక్టర్ అనుష పంచనామా నిర్వహించారు. ఇట్టి విషయంలో వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. కూచిపూడి జగదీష్ ఎస్సై తిరుమలాయపాలెం.



# నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీతో దేశ విద్యా వ్యవస్థను దిగజార్చిన కేంద్ర ప్రభుత్వం

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ధ్వజం

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**



నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ, దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు వ్యవహారంతో విద్యా వ్యవస్థ పరువును కేంద్ర ప్రభుత్వం దిగజార్చిందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ధ్వజమెత్తారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో శుక్రవారంనాడు విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం అత్యంత ఆందోళనకరమని, ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాశారని, అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటు చేసుకోవడం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని , దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ పరీక్షలను సక్రమంగా, పారదర్శకమైన పరీక్ష వ్యవస్థను నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మండిపడ్డారు. ఎంతో మంది తల్లిదండ్రులు అప్పులు చేసి, ఆభరణాలు అమ్మి తమ పిల్లలను ఈ నీట్ పరీక్షకు సిద్ధం చేశారనీ, నీట్ పరీక్ష ప్రశ్నపత్రాలు లీకేజీ ఆరోపణలు, పరీక్ష రద్దు వ్యవహారం పరిణామంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును, వారి ఆశలను గల్లంతు చేస్తూ అంధకారంలోకి నెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా అధైర్యపడకుండా ఉండాలనీ, విద్యార్థుల భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

## - ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిలువఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

## - కమటం వెంకటేశ్వర్రావు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 15, పినపాక ప్రతినిధి**



అశ్వాపురం మండలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (కోపరేటివ్ సొసైటీలకు) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, డిమాండ్ చేస్తూ ఈరోజు అశ్వాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ, ూ×ఖూ. రైతు సంఘం, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈనెల 14, 15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని, ఈ పిలుపులో భాగంగా ఈరోజు అశ్వాపురం మండలంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండలాలను నియ మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, వెంటనే రాష్ట్రంలోని 908. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నామినేటెడ్ పాలక మండలనీ నియమించాలని గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లను ఇవాళ పాలక పార్టీ కాంగ్రెస్ సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవాలని చూస్తుందని. అన్ని ప్రాంతాల నుంచి సేకరించాలని లేనియెడల ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నామినేటెడ్ వ్యవస్థకు పూర్తిస్థాయి చట్టబద్ధత లేదని రాజ్యాంగంలోని ఆర్టికల్.243 గ.ఎ. ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చూడాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆంతనేని సురేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నెల్లిపాక సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కమటం సురేష్,ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు, జక్కుల రామచంద్రరావు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,ఈనపల్లి పవన్ సాయి, కొత్తపల్లి సీతారాములు, అక్కెనపల్లి నాగేంద్రబాబు, కణితం ఉపేందర్, తెల్లం వెంకటరమణ, తెల్లం రాజు, బండ్ల తిరుపతయ్య, చెలికాని శ్రీనివాస్, గద్దల రాము, కంచర్ల మురళి, జూ×.ూ×ఖూ. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీ జే పీ వత్తిడి వల్లనే బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాపాడుతుంది

## అధికార పార్టీలో మంత్రి కొడుకైనా,తన మనుషులెవరైనా ఎలాంటి నేరానికి పాల్పడినా,తప్పులు చేసినా చట్టం వారికి చుట్టం అవుతుంది - ఆర్.సీత,పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 15**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం సామాన్య మహిళలపై,మైనర్ బాలికలపై అత్యాచారాలు, హత్యలు చేసిన వారికి చట్టం వారికి చుట్టం అవుతుందని,ఈ నేపథ్యంలోనే పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేంద్ర హోమ్ మంత్రి బండి సంజయ్ కొడుకు సాయి భగీరథ్ ను అరెస్టు చేయకుండా బీ జే పీ తీవ్రమైన వత్తిడి తేవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాయి భగీరథ్ ను కాపాడుతున్నదని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత స్పష్టం చేశారు.శుక్రవారం ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారాన్ని ఖండిస్తూ, బండి సాయి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)ఆధ్వర్యంలో మందనపల్లి లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడం చేశారు.ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ,పోలీస్ సహాయ మంత్రి అంటే ప్రజలకు సహాయం చేసే విధంగా ఉండకుండా,ప్రజలకు రక్షణ కల్పించకుండా తన ఆచరణ అంతా రెచ్చగొట్టే ప్రసంగాలతోనే సరిపోతుందని,ఈలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యానాల వల్లనే తన కొడుకు అసభ్యకరమైన ప్రవర్తన,ఆచరణ ఉన్నదని,అందులో భాగమే మైనర్ బాలికపై అత్యాచారమని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన భగీరథ్ స్థానంలో ఒక ముస్లిం యువకుడు,లేక ఒక సామాన్యుడు ఉంటే బీ జే పీ వాళ్ళు ఈ పాటికి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసేవాళ్ళని,పోలీస్ ల పై తమ ప్రభుత్వ పలుకుబడిని ఉపయోగించి విచ్చలవిడిగా దాడులకు పాల్పడేవారని అన్నారు.అట్టడుగు వర్గాల మహిళలపై,దళితులపై,సామాన్య,మధ్యతరగతి మహిళలపై అత్యాచారాలు జరిగితే న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు పోతే చట్టాలు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,పోలీస్ లు ఏమీ చేయకుండా,తిరిగి బాదితులనే బద్నాం చేస్తూ,అక్రమ కేసుల్లో యిరికిస్తారని, ప్రభుత్వం క్షణాలలో అరెస్టులు,ఎన్ కౌంటర్ లు,అక్రమ కేసులు నమోదు చేయడం జరిగేదని అన్నారు. చట్టం సామాన్యులకు ఒక తీరు,అధికార పార్టీలకు,సంపన్నులకు, అరాచక శక్తులకు మరో తీరుగా చట్టాలు కొనసాగుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు,మరియు మదనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ,జిల్లా నాయకురాలు తమ్మిడి మాధవి,తమ్మిడి ఉమా, కడకంచి అనిత, ధార సుగుణ,పద్మ సుస్మిత, మారెబోయిన శ్రీలత,దొప్ప పావని,భవాని,దడిగే సిద్ధమ్మ,సి.హెచ్.కృతిక,నీలం అందాలు కడకంచి సత్తేమ్మ,లక్ష్మీ ప్రసన్న,తనీషా, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్,పీ డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్,ఐ ఎఫ్ టి యు,ఏ ఐ కె ఎమ్ ఎస్ నాయకులు తమ్మిడి అంజయ్య,డొంకెన శ్రీహరి, దార యాదగిరి,కడకంచి బీరయ్య కడకంచి సత్యనారాయణ,కుర్రి మార్కండేయ,కడకంచి రమేష్ కల్లెపు నిశాంత్ ఉదయ భాస్కర్,సుంచు రాములు కర్రే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులుకు శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం జిల్లా నేతలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**





శుక్రవారం హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పొలిట్బ్యూరో సభ్యులుగా నియమింపబడిన బక్కని నరసింహులు ని, మరియు అరవింద కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ రాజకీయ పరిస్థితులపై వారికి పూర్తిగా వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు, జిల్లా సీనియర్ నాయకులు తాళ్లూరి అప్పారావు, జిల్లా నాయకులు వనమా వాసు జిల్లామహిళా నాయకురాలు, ఎమ్ రజిని,నల్లమాసు మల్లయ్య , నల్లమోతు విటల్,కొమ్మినేని రామయ్య, చంద్ర రవికుమార్, నున్న రామారావు,మోరంపూడి చంద్రశేఖర్,రాజేశ్వరరావు, చెన్న కేశవరావు,రాంప్రసాద్, నవీన్ సయ్యద్ బాబు, కిలారి వాసు, తమ్మీ రాము,, సి హెచ్ రాధాకృష్ణా తదితరులు పాల్గొనటం జరిగింది జై తెలుగుదేశం

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజా భవనం ముందు నిరసన

## ప్రభుత్వం సానుకూల స్పందన

## వారం రోజులు లలో కమిటీ ఏర్పాటు అని హామీ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వివిధ జిల్లాలో ఉన్న ఉద్యమకారులందరూ హైదరాబాద్ ప్రజా భవన్ ముందు నిరసన చేశారు .ప్రభుత్వం అన్ని జిల్లాల్లో తెలంగాణ ఉద్యమకారుల ను అక్రమ అరెస్ట్ లు చేసినా కూడా పెద్ద ఎత్తున ఉద్యమకారులు ప్రజా భవన్ దగ్గరికి వెళ్ళారు .ఈ క్రమంలో నిరసన చేస్తున్న ఉద్యమకారులను పోలీస్ అధికారులు ప్రజాపాలనలో వినతి పత్రాలను స్వీకరిస్తున్న (తీసుకుంటున్న) అధికారి చిన్నారెడ్డి దగ్గరకు తీసుకొని వెళ్లారు . ఆయన సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి కి లెటర్ రాశారు . ఆ లెటర్ ను తీసుకొని ఉద్యమకారుల ప్రతినిధులను వెంటబెట్టుకుని పోలీసులు తమ వాహనంలో సెక్రటేరియట్ కి తీసుకెళ్లి ఆరవంతస్తులో ఉన్న సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి దగ్గరికి తీసుకెళ్లారు . ఆయన ఉద్యమకారులతో మాట్లాడి వారి ఆవేదనను విని ,ముఖ్యమంత్రి ఆదేశానుసారం చర్చలు జరిపారు . ఈ సమస్య ఆల్రెడీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో కూడా ఉందని ఒక వారం రోజులలో కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2 లోపల స్పష్టమైన ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , బచ్చల పద్మాచారి , కేలోత్ రవిచంద్ర చౌహాన్ , మొతుకురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , ఉపేందర్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , నల్లా స్వరూప , ధనలక్ష్మీ , కమలమ్మ , ఆకారపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .








# కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం తనిఖీల్లో 80 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలు మూడు బెల్ట్ షాపుల్లో మద్యం స్వాధీనం చేసుకున్నాం

## - డి.ఎస్.పి రవీందర్ రెడ్డి

**(నేషనలిస్ట్ వాయిస్) మే 15, పినపాక ప్రతినిధి.**

మణుగూరు అశోక్ నగర్ లో సిఐ నాగబాబు, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ అశోక్ రెడ్డి ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై సురేష్ ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో పాల్గొనడం జరిగింది. 80 టూ వీలర్, నాలుగు ఆటోలు స్వాధీనం చేసుకున్నాం. మూడు బెల్ట్ షాపులపై కేసులు పెట్టడం జరిగింది. ప్రజల మధ్యకు వెళ్లి అసాంఘిక శక్తులను పట్టుకునేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఉద్దేశం. మణుగూరు పారిశ్రామిక ప్రాంతం ఇతర రాష్ట్రాల నుండి కిరాయికి వస్తుంటారు ఆధారాలు లేకుండా కిరాయికి ఇవ్వద్దు. ఇతర రాష్ట్రాల వారు మీ వద్ద కిరాయికి ఉంటే పోలీసులకు సమాచారం ఇస్తే మేము విచారణ చేస్తాం.. అలాగే సైబర్ క్రైమ్ పట్ల, వాహనదారులు హెల్మెంట్, సీట్ బెల్ట్ పై అవగాహన పరచడం జరిగిందని డిఎస్పి రవీందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం సర్పంచ్ కలవబోయిన మాధవరావు పాల్గొన్నారు.




# ఘనంగా గ్రంథాలయ జ్ఞానోత్సవం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో విద్యా వారోత్సవాల సందర్భంగా 15-05-2026 న ఎస్ఆర్ &బీజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం, కళాశాల గ్రంథాలయంలో “మన గ్రంథాలయ జ్ఞానోత్సవం” కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు, కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పుస్తకాల ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే గ్రంథాలయ ఆధునీకరణ మరియు పరిశుభ్రత, గ్రంథాలయ వినియోగాన్ని విస్తరించడం పై అవగాహన కల్పించడం అనే ముఖ్య ఉద్దేశ్యాలతో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ , కవి విమర్శకులు కళాశాల పూర్వ అధ్యాపకులు సీతారాం , కొండపల్లి శేషు ప్రసాద్ , మోదుగు వేలాద్రి , ప్రసేన్ మీడియా మిత్రులు అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పుస్తక రచయితల సన్మానం, పుస్తక విరాళ కార్యక్రమం, ఉత్తమ పాఠకుల సత్కారం, పత్రికా విలేకరుల గ్రంథాలయ యాత్రతో పాటు గ్రంథాలయ పరిశుభ్రత, ఆధునీకరణ, బార్ కోడింగ్ మరియు మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కళాశాల గ్రంథాలయంలో సుమారు 53 వేల పుస్తకాలు ఉన్నాయని, 20 కి పైగా మ్యాగజైన్ సబ్స్క్రిప్షన్ చేసినట్టు, వన్ నేషన్ వన్ సబ్స్క్రిప్షన్ ద్వారా 35 వేల ఈ-జర్నల్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకొని డౌన్లోడ్ చేసుకునే సదుపాయం ఉన్నట్లు, కళాశాలలోని అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు రిఫరెన్స్ మరియు టెక్స్ట్ బుక్స్ అందుబాటులో ఉన్నట్టు, కళాశాల గ్రంథాలయం ఇన్ఫ్లిబ్నెట్ ద్వారా గ్రంథాలయ ఆటోమేషన్ కు ఎస్ ఓ యు ఎల్ 3.0 సాఫ్ట్వేర్ ని ఉపయోగించి పుస్తకాలను ఈ-డేటాబేస్ లో పొందుపరిచినట్టు పాఠకులు వాటిని డేటాబేస్ లో సెర్చ్ చేసుకునే విధంగా ఉన్నట్లు వివరించారు. గ్రంథాలయానికి ప్రత్యేకంగా వెబ్సైట్ ద్వారా విద్యార్థులకు అవసరమైన నోటిఫికేషన్లు ఉద్యోగ సమాచారం వివరాలను అందిస్తున్నట్లు వివరించారు. గ్రంథాలయంలో ప్రత్యేకంగా ఆడియో విజువల్ రూమ్ లో విద్యార్థులకు సెమినార్లు నిర్వహించుకోవడానికి ప్రత్యేక సదుపాయం ఉన్నట్లు తెలియజేశారు, కళాశాల గ్రంథాలయం ఉన్నతమైన, ఉత్తమ జ్ఞాన సంపదతో నిండి ఉందని వాటిని విద్యార్థులు సమృద్ధిగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విభిన్న అంశాలపై పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గ్రూప్స్, బ్యాంకింగ్, రైల్వే, యు పి ఎస్ సి, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను విద్యార్థులకు పరిచయం చేశారు. కళాశాల పూర్వ త్రైమాసిక మ్యాగజైన్ “స్పందన”, 1962 నుండి 2011 వరకు గల వాటిని ప్రదర్శించారు, స్పందన మ్యాగజైన్ లో గల అప్పటి పూర్వ అధ్యాపకుల, విద్యార్థుల రచనలు, కళాశాల కార్యక్రమాలు, విద్యార్థి సంఘాల నాయకుల ఎన్నిక, విద్యార్థి సంఘాల కార్యదర్శి నివేదికలు, పూర్వ విద్యార్థుల కవితలు, పూర్వ విద్యార్థుల అకాడమిక్, స్పోర్ట్స్, కరికులం, ఆక్టివిటీస్ ఎంతో ఆకట్టుకున్నాయి, పూర్వ విద్యార్థులు అధ్యాపకులు ఆనాటి కళాశాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పుస్తక సమీక్ష కార్యక్రమంలో విద్యార్థులు తాము చదివిన పుస్తకాల గురించి విశ్లేషణాత్మకంగా వివరించారు. వారికి నచ్చిన పుస్తకం తమ ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని, విద్యాభివృద్ధిని ఎలా ప్రభావితం చేసిందో తెలియజేశారు. అలాగే రచయితల





రచనా శైలి, కథన పద్ధతి, సామాజిక సందేశం వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు రచించిన పుస్తకాలకు విశేష గుర్తింపునిస్తూ రచయితలను ఘనంగా సన్మానించారు. “పుస్తక విరాళం” అనే వినూత్న కార్యక్రమాన్ని ఎస్ ఆర్ & బీ జి ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మం, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మహమ్మద్ జాకిరుల్లా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు మరియు ఇతరులు తమ వద్ద ఉన్న పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఆర్థికంగా పుస్తకాలు కొనుగోలు చేయలేని విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ పేర్కొన్న “బుక్ ఆర్ ఫర్ యుఎస్ఏ” అనే గ్రంథాలయ శాస్త్ర ప్రాథమిక సూత్రాన్ని ఈ కార్యక్రమం ద్వారా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. పూర్వ అధ్యాపకులు కవి సీతారాం , పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమల్ రావు , బోటనీ అధ్యాపకురాలు సురేపల్లి ఇంద్రాణి పుస్తకాలను, పుస్తక విరాళానికి అందించారు. స్థానిక ఖమ్మం ప్రాంతానికి చెందిన పత్రికా విలేకరులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను గ్రంథాలయ యాత్రకు ఆహ్వానించారు. వారు గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శనలు, పుస్తక సమీక్షలు, పుస్తక విరాళ కార్యక్రమాలు మరియు ఆధునీకరణ చర్యలను ఆసక్తిగా పరిశీలించారు. గ్రంథాలయంలోని విలువైన సమాచారాన్ని సమాజానికి చేరవేయడానికి మీడియా ద్వారా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఎస్ ఆర్ & బీజిఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) ఖమ్మంలో నిర్వహించిన “మన గ్రంథాలయ జ్ఞానోత్సవం” కార్యక్రమం విద్యార్థుల్లో పఠన సంస్కృతిని పెంపొందించడమే కాకుండా గ్రంథాలయ పరిశుభ్రత, ఆధునీకరణ, డిజిటల్ నిర్వహణ మరియు మౌలిక వసతుల అభివృద్ధికి కూడా దోహదపడింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.ఎల్.ఎం శాస్త్రి, సిహెచ్ శ్రీనివాస్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సునంద, కళాశాల గ్రంథాలయ అధికారి డాక్టర్ పి. విజయ్ కుమార్, లైబ్రరీ కమిటీ మెంబర్స్ డాక్టర్ బి వీరబ్రహ్మం, డాక్టర్ జి వీరన్న, కే రవికుమార్, కే మధు, డాక్టర్ కే కార్తీక్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ బి శ్రీనివాస్, డిపార్ట్మెంట్ విభాగాల అధికారులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పత్రికా విలేకరులు, లైబ్రరీ స్టాఫ్ మెంబర్స్ వెంకటలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యశమోని నవీన్ మృతికి క్లాస్ మెంట్ ఆర్థిక సహాయం!!

## కొత్తగోల్ల శంకర్ పదవ తరగతి క్లాస్మేట్!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లా వనపర్తి పట్టణానికి చెందిన వల్లబ్ నగర్ నివాసి మా తోటి మిత్రుడు యశమోని నవీన్ గుండెపోటుతో మరణించినందుకు గాను మృతుడి భార్య పావని కుటుంబ సభ్యుల సమక్షంలో 2004 -2005 10 వ తరగతి బ్యాచ్ మిత్రులు అందరం కలిసి మన తోటి మిత్రుని వాళ్ల కుటుంబ సభ్యులకు మా బ్యాచ్ మెంట్ తరఫున భరోసాగా 26,700 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తనతో చదువుకున్న మిత్రులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సై మహేందర్ రెడ్డి ని కలిసిన నవీన్ కుమార్

**తొర్రూరు మే15(నేషనలిస్ట్ వాయిస్)**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ బదిలీ కాగా నూతనంగా ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎన్కే డెవలపర్ చిదిరాల .నవీన్కుమార్.కార్యక్రమంలో,నవీన్ కుమార్ వెంట ఉదయం రిపోర్టర్ అంకం .సురేష్,నేషనలిస్ట్ వాయిస్ రిపోర్టర్ మహంకాళి. వెంకటేశ్వర్లు. లోకల్ గైడ్ రిపోర్టర్ రాపోలు శ్రీనివాస్.



# భట్టుపల్లిలో బిఆర్ఎస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రేగా కాంతారావు

- రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే - కాంగ్రెస్‌పై రేగా ఫైర్...
- రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోంది రేగా...
- బిఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలి కార్యకర్తలకు రేగా పిలుపు...
- భట్టుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమావేశం...



**(నేషనలిస్ట్ వాయిస్) మే 15, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పినపాక అభివృద్ధి ప్రదాత శ్రీ రేగా కాంతారావు ప్రారంభించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దం సాంబయ్య అధ్యక్షతన, మండల అధ్యక్షుడు రావుల సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కార్యాలయం ప్రారంభం కావడం శుభపరిణామమని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భేదాభిప్రాయాలు పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేస్తూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కరోనా పరిస్థితుల్లో కూడా రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు సకాలంలో అందించామని గుర్తుచేశారు. ప్రస్తుతం రైతులకు రైతుబంధు, రైతుభీమా, పింఛన్లు సకాలంలో అందకపోవడమే కాకుండా వడ్ల కొనుగోలులో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. యూరియా కట్టలపై యాప్ విధానం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కాంగ్రెస్ పార్టీకి ఎదురైన పరిస్థితులే త్వరలో తెలంగాణలో కూడా ఎదురుకానున్నాయని అన్నారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్యపడవద్దని, పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అక్కిరెడ్డి వెంకటరెడ్డి, బైరిశెట్టి చిరంజీవి, కొమరం రాంబాబు, సర్పంచ్ బట్టలు సందీప్, ఉపసర్పంచ్ బుడగం రాము, ఉప్పల శ్రీధర్, ముద్దం సతీష్, ఉప్పల ఆదినారాయణ,ఓర్సు సత్యనారాయణ, కుంటిగొర్ల వెంకన్న, బిర్ర విష్ణు, ఏగ్గడి భాస్కర్, కుంచం వీరన్న, గవిని లింగయ్య , సుర మధు , కరకాపల్లి శ్రీను ఈసం నాగమణి, ఉప్పలి కాంతారావు ,ఓర్సు భాస్కర్, ఉప్పలి సాంబశివరావు, ఈసం శంకరయ్య ,శివరాత్రి సాంబశివరావు, తోలేం రాంబాబు, లక్ష్మీరాయణ, ప్రభాకర్, శ్రీదేవి , సోషల్ మీడియా వారియర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**సుల్తానాబాద్ మే-15 నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్రెపల్లి లో రెండు వేల ఇరవై ఆరు రెండు వేల ఇరవై ఏడు విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. గోల్డీ బాల్బీర్ కౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందదలచిన విద్యార్థులు ఈ నెల ఇరవై ఐదవ తేదీ లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ అయిన తెలంగాణ మోడల్ స్కూల్స్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి అలాగే ఎ సి ఇ, గ్రూపులు అందుబాటులో ఉండగా, ప్రతి గ్రూపులో నలభై సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు పూర్తి చేసిన అనంతరం, అప్లికేషన్ ప్రతిని కళాశాలలో సమర్పించాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సమయానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల యాజమాన్యం తెలిపారు..

# డీజిల్ పెట్రోల్ ధరలను పెంచిన బిజెపికి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

- పొదుపు సూత్రం ప్రజలకు చెప్పి దొంగచాటుగా పెట్రోల్ డీజిల్ ధరల పెంపు.
- గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రక్షణ సేన, కరీంనగర్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం అడ్డగోలుగా పెంచుతూ ప్రజలపై బిజెపి కేంద్ర ప్రభుత్వం భారం మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కేంద్రం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడ్డు అదుపు లేకుండా ఈ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. కేంద్రం ప్రభుత్వం పెంచిన ఇంధన ధరల వల్ల సామాన్య పేద మధ్య తరగతి ప్రజల జీవనం విధానం మీద తీవ్రంగా దెబ్బ పడుతుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఈ ధరల పెంపు ద్వార ప్రజ రవాణాతో ముడిపడి ఉన్న అన్ని రంగాల కార్మికుల మీద ప్రజలమీద, వ్యాపారుల మీద తీవ్రమైన దెబ్బ పడుతుందని వారు అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తరువాత ఇలా అన్యాయంగా పెట్రోలు, డీజిల్ ధరల పెంచడం కోసం ప్రధాన మంత్రి ప్రజల దృష్టి మల్లించాడానికి పొదుపుగా వాడాలి. కాన్వాయ్ లు తగ్గించాలని అదేవిధంగా ప్రజలు ఏది తినాలో, ఏది కొనుగోలు చెయ్యాలో అని కొత్త కొత్త కథలు మనకు చెప్పిన ప్రధానమంత్రి తను మాత్రం ఐదు రోజులపాటు విదేశీ పర్యటన వెళ్తూ వెళ్తూ ఈ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి పోయారు దేశ ప్రజలు ఇన్ని ఇబ్బందులకు నెట్టివేసి వారు మాత్రం హంగు ఆర్భాటాలతో విదేశాలకు బయలుదేరి పోవడంతో బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న ప్రజలను గాలికి వదిలేసి పలనచేస్తుందనే విషయం తేలిపోయిందని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**హుజురాబాద్ ఇల్లందకుంట మే 15 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ (హుజరాబాద్) ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ధారా సురేష్ ప్రారంభించగా, ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ పర్యవేక్షించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మెగా శిబిరంలో హుజరాబాద్ శ్రీనివాస విజన్ సెంటర్, కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ మరియు హనుమకొండ శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ వైద్య నిపుణులు సేవలందించారు. మొత్తం 196 మంది రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు కంటి చుక్కల మందులను పంపిణీ చేశారు.

**ఉచిత ఆపరేషన్లు:**

కంటి పరీక్షల నిర్వహణలో 19 మందికి కంట్లో పొరలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వీరికి శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని కంటి పరీక్ష నిపుణులు శ్రీనివాస వెల్లడించారు. పేద ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ జగదీశ్వర్ కోరారు.

**వైద్య బృందానికి సత్కారం:**


శిబిరంలో విశేష సేవలందించిన వైద్యులను మరియు సిబ్బందిని గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు శాలువాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్, హాస్పిటల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**

శుక్రవారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ జాస్తి పల్లి గ్రామ వస్తులైన దేవుళ్ళ కృష్ణయ్య బుచ్చమ్మ వారి మనవడు వంశీకృష్ణ - విజయలక్ష్మి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.



# ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ మరియు అతని శ్రేయోభిలాషుల వితరణతో బాత్రూం నిర్మాణం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 15**



ఆదరణ సేవా ఫౌండేషన్ లో ఉన్న వృద్ధులు మానసిక వికలాంగుల కు బాత్రూం సౌకర్యం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి చేడే శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి బాత్రూం నిర్మాణాని పూర్తి చేయించారు. నిర్మాణానికి ఆయన ఖర్చు 43 వేల రూపాయలలో చేడే శ్రీనివాస్ సునిత దంపతులు 28 వేల రూపాయలు వారి శ్రేయోభిలాషులైన విశ్రాంతి అధ్యాపకులు సాంబయ్య 5000 రూపాయలు వారి మిత్రురాలు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు నిస్సి బాత్రూం గురించి తెలియపరిచిన వెంటనే స్పందించిన చెడే శ్రీనివాసరావు కి సాంబయ్య కి వారి మిత్రురాలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# నూతన పోలవరం జిల్లా బిజెపి అధ్యక్షులుగా ఈక బుల్లి కొండలు దొర నియమకం

పోలవరం జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులుగా

**నేషనలిస్ట్ వాయిస్ : 15 మే ::**



ఈక బుల్లి కొండలు దొర ను నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి నూతన జిల్లా అధ్యక్షులను నియమించినట్లు పార్టీ ప్రకటనలు విడుదల చేసింది. నూతన జిల్లా అధ్యక్షుడు ఈక బుల్లి కొండలు దొర గతంలో ఏబీవీపీ కార్యకర్త గా ప్రస్తావాన్ని మొదలుపెట్టి ఉమ్మడి తూర్పుగోదావరి జీల్లాలో గిరిజన మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శిగా, ఏపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రధాన కార్యదర్శిగా, అరుకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రంపచోడవరం నియోజకవర్గం కన్వీనర్ గా పనిచేసారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.

# విద్యా కుసుమం బృందకు సన్మానం

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులు విద్యలో ప్రతిభ చూపడంతో పాటు ఇంకా ఎత్తైన విద్యా శిఖరాలకు ఎదగాలని జన విజ్ఞాన వేదిక నాయకులు ఎం రాంప్రదీప్ అన్నారు. ఇటీవల పదవ తరగతి పరీక్షలలో 577 మార్కులు తెచ్చుకొని ప్రతిభ చూపిన తిరువూరు సాయి రాఘవ కాలనీకి చెందిన బి బృంద అనే విద్యార్థినికి ఆ కాలనీవాసులు రామ్ ప్రదీప్, మహేష్ లు శుక్రవారం నాడు శాలువా కప్పి సన్మానించారు.



# పుస్తక పఠనమే విజయానికి బాట

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 15**

విద్యా వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం,పుస్తకాల పట్ల అభిరుచిని కలిగించడం లక్ష్యంగా నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గ్రంథాలయ జ్ఞానోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విద్యార్థుల మేదస్సును పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి, విద్యార్థులు పుస్తక ప్రదర్శన, పుస్తకాల విరాళాల సేకరణ ప్రోత్సహించాలని తెలియజేయడం జరుగుతుంది. గ్రంథాలయాల వల్ల ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వివిధ పుస్తకాలను విద్యార్థులకు పరిచయం చేసి,వాటి ప్రాముఖ్యతను వివరించారు. కథలు,విజ్ఞాన సర్వస్వాలు, జీవిత చరిత్రలు,సాధారణ జ్ఞాన పుస్తకాలను చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని అధ్యాపకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ అధ్యాపక బృందం బాల సైదులు,పద్మజ,జ్యోతి, సునీత,ప్రమీల,సంధ్య, వెంకన్న పాల్గొన్నారు.




# తెలంగాణ ఉద్యమకారుల అరెస్ట్

**కరీంనగర్ టౌన్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఉద్యమకారుల జేఏసి పిలువు మేరకు శుక్రవారం రోజున సీఎం ఇల్లు ముట్టడికి పిలుపు నిచ్చిన సందర్భంగాతెలంగాణ జేఏసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ బోత్త వెంకటమల్లయ్య కరీంనగర్ పట్టణం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ లను కరీంనగర్ ×× పట్టణ పోలీసులు తెల్లవారు జామున 4:45 ని లకు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి నివాస స్థలాలు, పెన్షన్, ఆరోగ్య కార్డులు తదితరులు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఆరు గ్యారంటీల్లో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం వంటి అంశాలను చేర్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందరికి చేసినట్టుగానే మోసం చేసి మొండి చేయి చూపిందని వారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పునావృత్తం చేస్తుందని గత ప్రభుత్వంకు పట్టినగతే కాంగ్రెస్ కు పడుతుందని వారు శాపనార్థాలు పెట్టారు. ఎద్దేడిసిన ఎవుసం రైతేడిసిన రాజ్యం రాణించవనట్లు స్వరాష్ట్రం సాధన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి పోరాడిన తెలంగాణవాదులను విస్మరిస్తే ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు దుయ్యబట్టారు. అరెస్టులు, నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తే తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు, ఉద్యమకారులు సిద్ధమౌతున్నారని ఇకనైనా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు ప్రక్రియ ప్రారంభించాలని లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ప్రజాఉద్యమంగా రగిలిస్తామని ఈ సందర్భంగా కరీంనగర్ ఉద్యమకారుల ఝెఏ చైర్మన్ బొత్త వెంకటమల్లయ్య, ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656